స్థాపితము 1925 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు:- ఎస్. నరోత్తమరెడ్డి ఎం.ఏ

సంపుటి 16 • సంచిక 10 | హైద్రాబాద్ 10-1-63 గురువారం • 4 పేజీలు 7 నయాపైసలు

101793

మద్రాస్ - పూనాలలో సైనికాధికారుల శిక్షణ కేంద్రాలు

కలకత్తా, జనవరి 9: సైనిక అధికారులకు శిక్షణ ఇవ్వడానికై ప్రభుత్వము మద్రాస్ లోను, పూనాలోను క్రొత్తగా రెండు శిక్షణ పాఠశాలల తెరచిందని కేంద్ర రక్షణ మంత్రి శ్రీ వై. బి. చ్యవన్ నేడు తెలిపారు.

మన సైనికులకు శిక్షణ ఇవ్వడానికి విదేశాలనుండి ఎవరూ రప్పించ బడటము లేదని భారత సైనిక అవసరాల మదింపు వేయడానికి సైనిక నిపుణుల బృందము మాత్రము త్వరలో వస్తున్నదని ఇటీవలి సరిహద్దు పోరాటములో గడించిన అనుభవము దృష్ట్యామన సైనిక శిక్షణ విధానములో కొన్ని మార్పులు తేబడుతాయని వీరు తెలిపారు.

వీధులలో గాలిపటాల ఎగురవేతపై నిషేధం

హైద్రాబాదు, జనవరి 9

హైద్రాబాదు నగర పోలీసు చట్టము 63 (i) వ సెక్షను క్రింద వీధులు, బహిరంగస్థలాలలో గాలిపటాల ఎగురవేత నిషేధించబడినదని ప్రజలకు తెలుపబడుతున్నది. ఈ నిబంధనను ఉల్లంఘించినవారు శిక్షార్హులవుతారు.

తెగిపడే గాలిపటాలను అందుకోవాలనే కుతూహలముతో పిల్లలు వీధులలో పరుగెత్తకుండా వారిని ప్రమాదాలను నివారించడము ద్వారా పోలీసులతో సహకరించవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేయబడుతున్నది.

బంగారం దొంగవ్యాపారం నిరోధానికి ప్రభుత్వం పూనిక

నగలు మినహా ఇతర బంగారం నిల్వలు ఎంతో తెలుపాలి

ప్రజలకు కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మురార్జీదేశాయి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 9

బంగారు నగలు మరియు కొద్దిమొత్తపు ఇతర వస్తువుల రూపములో తప్ప ప్రభుత్వానికి తెలియ బరచకుండా బంగారాన్ని కల్గి ఉండటం భారత ప్రభుత్వం అమలు పరచిన బంగారు కంట్రోలు నిబంధనల క్రింద చట్ట వ్యతిరేకం కాగలదు.

డిఫెన్స్ ఆఫ్ ఇండియా చట్టం క్రింద సిద్ధం చేయబడిన ఈ నిబంధనలు రేపటి నుండి అమలులోనికి వస్తాయి.

నేటి కాబినెట్ ఆర్థిక మంత్రి మురార్జీ దేశాయి రేడియో ద్వారా జాతికి చేసిన విజ్ఞప్తిలో బంగారు కంట్రోలు నిబంధనల ప్రజలు పాటించి బంగారం దొంగ వ్యాపారాన్ని నిర్మూలించాలని ఈ 'పచ్చలోహపు' దిగుమతుల క్రమముగా తగ్గించి వేయాలని కోరారు.

మన దేశంలోగల చేలాది కుటుంబాలు తమ బంగారు నగలు ఎంత ఉన్నాయో ఎంత బంగారాన్ని కలిగి ఉన్నారో వెల్లడించాలని కోరడము ప్రభుత్వ అభిమతం కాదని రేపటి నుండి ఒక నెలలోగా ప్రజలు తమ వద్ద గల ఇతర బంగారాన్ని గూర్చి ప్రభుత్వానికి తెలుప వచ్చునని ఆర్థిక మంత్రి స్పష్టం చేశారు.

ప్రత్యేక పర్మిటు పొందలేక వారసత్వమువల్ల కాక నగల రూపములో లేని బంగారాన్ని వ్యక్తులు లేక సంస్థలు కలిగిఉండటము అక్రమము కాగలదు. లైసెన్సు కలిగిఉన్న డీలర్లు ఇట్టి బంగారాన్ని కలిగిఉండవచ్చును.

మన దేశములోఇప్పుడుఉన్న వగలను కరిగించి భవిష్యత్తులో ఎవరైనా నగలు చేయించే నగలు కాని లేక పాధారణముగా ఇతర బంగారువస్తువులనుండి తయారు చేసే నగలు కాని ఇకముందు సభ్యులుగు కారెట్ల బంగారాన్ని కలిగి ఉంటాయి. నగలు మినహా ఇతర బంగారు వస్తువులు చేయడము ప్రత్యేక లేక సాధారణ ఉత్తర్వుమ పొందిఉన్నవే తప్ప నిషేధింపబడుతుంది.

బంగారము దొంగ వ్యాపారాన్ని ఇంకా అసాధ్యము చేసేందుకుగాను బంగారముకరగించేవారు వ్యాపారస్తులపై కంట్రోలు ఉంటుంది. వీరుకాక సాధారణ వర్తకులు బంగారు లావాదేవీలు చేయడముపై కంట్రోలు ఉండగలదు. విద్యుచ్ఛక్తి సహాయముతో బంగారాన్ని శుద్ధిచేసేవారు ఇక నుండి లైసెన్సు కలిగిఉండాలి.

వగలుకాక ఇతర రూపాలలోఉన్న బంగారాన్ని కొనేందుకు వ్యాపారస్తులకే అనుమతి ఇవ్వబడుతుంది.

బంగారు కంట్రోలు నిబంధనల అమలుకు కంట్రోలు బోర్డు ఒకటి ఏర్పరచబడుతుందని శ్రీ దేశాయి తెలిపారు.

పాదన కోరుతున్నదని ప్రధాని నెహ్రూ తెలిపారు.

షోంబే ప్రకటన ఒక తీరు, జరిగే పనులు వేరు

కాను ఉధాంట్ పథకాన్ని అమలు పరుస్తానని కటాంగా అధ్యక్షుని సరికొత్త ప్రకటన

ఎలిజబెత్‌విల్, జనవరి 9

కాంగో పునరేకీకరణకు కటాంగా వేర్పాటు నిర్మూలనకు ఉధాంట్ పథకాన్ని తాను అమలు జరుపుతానని కటాంగా వినాశాన్ని యిక నిరోధిస్తానని నిన్న ఎలిజబెత్‌విల్ చేరిన కటాంగా అధ్యక్షుడు షోంబే తెలియజేశాడట.

కటాంగా ప్రజలందరకూ శాంతి చేకూర్చే లక్ష్యంతోనే తాను ఎలిజబెత్‌విల్‌కు చేరుకున్నట్లు షోంబే గత రాత్రి ఒక పత్రికా ప్రకటన చేశాడు. ఉధాంట్ పథకాన్ని అమలుజరుపుతానని యిందుకై సమితికి వ్యతిరేకంగా తాను వ్యవహరించలేననికూడా ఈ ప్రకటనలో షోంబే అన్నాడు.

కాని ఈ ఉదయం ఒక కటాంగా ప్రభుత్వ ప్రతినిధి కథనంప్రకారము లోబాట్‌విల్ కోల్వెజీలమధ్య కటాంగా సేనలు పవర్ పవర్ స్టేషన్‌ను ట్రాన్స్‌ఫార్మర్‌ను గతరాత్రి ప్రేల్చివేసినట్లు తెలుస్తున్నది. కోల్వెజీ ప్రాంతములోకూడా వంతెనలు, డాంలు, విద్యుచ్ఛక్తి కేంద్రాలవద్ద కటాంగా సేనలు బాంబులు పెడుతున్నాయట.

కార్మికుల భీమా కార్పొరేషన్ డైరెక్టర్ జనరల్ నగరానికి రాక

హైద్రాబాదు, జనవరి 9

కార్మికుల ప్రభుత్వ భీమా (ఇ.ఎస్.ఐ.) కార్పొరేషను డైరెక్టరు జనరల్ శ్రీ వి. ఎస్. రాజన్. ఐ.సి.ఎస్. 1968 జనవరి 10 వ తేదీ ఉదయము హైద్రాబాదుకువచ్చి 11వ తేదీ సాయంత్రమువరకు ఇచ్చట ఉంటారు. ఆయన నగరములో వున్న రెండురోజులలో రాష్ట్ర ప్రభుత్వాధికార్లనూ, పోలీసు, కార్మిక, ఆరోగ్య శాఖల మంత్రులను కలుసుకొని కార్మికుల ప్రభుత్వ భీమా పథకము విషయమై మాట్లాడుతారు. శ్రీ రాజన్ పవన్‌నగర్ పారిశ్రామికవాటిక ఎర్రగడ్డవద్ద నిర్మించబడుతున్న కార్మికుల ప్రభుత్వభీమావథకము అనుపత్రి స్థలాన్ని కూడా సందర్శిస్తారు.

నమితి శిశు సంక్షేమ నిధి

న్యూయార్క్, జనవరి 9

సమితి శిశు సంక్షేమ నిధి నుండి భారత దేశం 16 లక్షల డాలర్ల సహాయాన్ని గత సంవత్సరం పొందింది.

గ్రామాలలో పోషకాహారాన్ని ఉత్పత్తిచేసే కార్యకర్తల శిక్షణకై ఈ ధనం వినియోగించబడింది.

వ్యాధినిరోధం ద్వారా ఆరోగ్యాన్ని ప్రోత్సహించండి

వైద్యులకు డా॥ సుశీలానయ్యర్ విజ్ఞప్తి

తిరుపతి, జనవరి 9

హాస్టల్ జీవితంవల్ల విద్యార్థులకు క్రమశిక్షణ జీవితము అలవడుటయే కాక ట్యుటోరియల్ పద్ధతికు కూడా తగినంత అవకాశముంటుందన్న అభిప్రాయాన్ని కేంద్ర ఆరోగ్య మంత్రిణి డా. సుశీలానయ్యర్ నిన్న ఇక్కడ వెల్లడించారు.

కేంద్ర మంత్రిణి డా. సుశీలా నయ్యర్ నిన్నయిక్కడ వేంకటేశ్వర మెడికల్ కాలేజికి చెందిన విద్యార్థినుల హాస్టల్ భవనానికి శంకుస్థాపన చేస్తూ దేశ సేవకు తమ జీవితాలను అంకితం చేసిన ఉపాధ్యాయులు అవసరమయి వున్నారని అలాంటి వారివద్ద తయారయిన విద్యార్థులు సేవా రంగములో తృప్తికరంగా కృషిచేయగలరన్నారు. ఆరోగ్యమును ప్రోత్సహించే విషయములో వ్యాధినివారణకన్నా అత్యంత ప్రాముఖ్యంకలిగిన వ్యాధినిరోధానికి శ్రద్ధతీసుకొని కృషిచేయాలని కేంద్ర మంత్రిణి డా. సుశీలా నయ్యర్ వైద్యులకు విజ్ఞప్తి చేశారు.

కళను ప్రోత్సహించుటకు వృత్తి నాటక సంస్థలు

ప్రధాన నగరాలలో నెలకొల్పాలని రాష్ట్రమంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు విజ్ఞప్తి

రాజమండ్రి, జనవరి 9

అఖిల భారత తెలుగు రచయితల ద్వితీయ మహాసభల సందర్భములో యీనెల 6న యిక్కడ జరిగిన నాటక సాహిత్య సభకు రాష్ట్ర అబ్కారీ మద్యనిషేధశాఖ మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు అధ్యక్షత వహిస్తూ నాటక కళను ప్రోత్సహించుటకై ముఖ్యమైన నగరాలలో వృత్తి నాటక సంఘాలు నెలకొల్పవలసిన అవసరమెంతయినా వున్నదన్న అభిప్రాయాన్ని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ వహకారముతో ముగ్గురు మంత్రులు, జిల్లా పరిషత్తులు యీ కార్యక్రమాన్ని నిర్వహించవచ్చునన్నారు. రాజమండ్రిలోని తెలుగు నాటకరంగ స్థలమునకు నేడు యెదురవుతున్న సమస్యలు పరిస్థితులపట్ల విచారాన్ని వెల్లడిస్తూ అది తన పూర్వజన్మాన్యాత్వరలో పొందగలదని ఆశిస్తున్నామని అన్నారాయన.

ధార్వార్ కంపెనీ శాలము నాటి నుంచి తెలుగు నాటకాల చరిత్రను దాని ప్రాభవాన్ని రాష్ట్ర మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు వివరించారు.

ఆకాశవాణి విజయవాడ కేంద్రం నాటక దర్శకులు శ్రీ బంగారనకలింగేశ్వరరావు సభలో మాట్లాడుతూ యెలాంటి నాటకమైనా రాణించడం అదిజయప్రదము కావడము నాటక రచయిత, దానిలో పాల్గొన్న నటీనటులు, నాటకాన్ని తిలకించే ప్రేక్షకులపై ఆధారపడి వున్నదన్నారు. శ్రీయుతులు భమిడిపాటి రాధాకృష్ణ, వి. వి. ఎల్. నరసింహారావు, జమ్ములమడక మాధవరాయ శర్మ తెలుగు నాటక రంగస్థలమునకు సంబంధించిన నాటి నేటి పరిస్థితులను సమీక్షిస్తూ వుపన్యసించారు.

తెలుగు రచయితల సదస్సు

నాటక సాహిత్య సభకు ముందు శ్రీ అడ్డేపల్లి వివేకానందాదేవి అధ్యక్షతన జరిగిన తెలుగు రచయితల సమావేశములో పలువురు మహిళలు వేదశాలమునాటి నుంచి సాహితీ రంగములో మహిళలు నిర్వహించిన ప్రముఖ పాత్రను గురించి ప్రసంగించారు.

అదే రోజున జరిగిన అఖిలభారత తెలుగు రచయితల సభలో కేంద్రీ ప్రభుత్వ ప్రణాళిక ప్రచారశాఖ సాంఘీయాధికారి శ్రీ వి. ఎస్. వి. రావు (ఆంధ్రప్రదేశ్) మాట్లాడుతూ ప్రభుత్వ యేజెన్సీల ద్వారా నిర్వహించబడుతున్న జాతీయ రక్షణకృషి ఉద్యమానికి సహాయ సహకారములు అందజేయవలసిందని తెలుగు రచయితలు, కవులు కళాకారులకు విజ్ఞప్తి చేశారు.

దేశానికి స్వాతంత్ర్యమొచ్చిన తరువాత ప్రజలకు ప్రభుత్వానికి మధ్య భేదమేమీ లేదన్నారాయన. కార్యసిద్ధమైన ఖడ్గంతోను రచనా శక్తికి ఆధార భూతమైన కలముతోను దేశ స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకోడానికై కృషి జరగవలసి వున్నదన్నారు.

రాజమండ్రిలోని గవర్నమెంటు ట్రైనింగ్ కాలేజికి చెందిన సిటిజన్ విస్ ట్రైనింగ్ క్యాంపులో జరిగిన సమావేశంలో శ్రీ వి. ఎస్. వి. రావు ప్రసంగిస్తూ ప్రయోజనాత్మకమైన దేశభక్తిని సమాజ చైతన్యం పెంపొందించుటకై కృషి చేయవలసిందని ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. ఆంధ్రజనత సంపాదకులు శ్రీ కె. ఎస్. సుబ్రహ్మణ్యం సమావేశానికి అధ్యక్షత వహించారు.

మైనరు ఇరిగేషను కేటాయింపు సగానికి సగం పెంచే నిర్ణయం

కేంద్రమంత్రి శ్రీ రాంసుభాగ్‌సింగ్ వివరణ

గొర్రెల పెంపకం కేంద్రాలు, విత్తనాల కార్పొరేషన్ పథకాలకై కేంద్ర నిర్ణయం కూడా

హైద్రాబాద్, జన 9

మైనర్ ఇరిగేషన్ అభివృద్ధి కొరకు మూడో ప్రణాళికలో 50 శాతం హెచ్చింపునకు భారతప్రభుత్వం నిర్ణయించిందని కేంద్ర వ్యవసాయశాఖమంత్రి శ్రీ రాం సుభాగ్‌సింగు నేడిక్కడ విలేఖరులకు వెల్లడించారు. ఆయన నాలుగు రోజులపాటు ఆంధ్రప్రదేశ్‌లో పర్యటిస్తారు.

దేశ ఆహారోత్పత్తిని అధికంకావించడానికి మైనర్ ఇరిగేషన్‌కు, భూసార పరిరక్షణకుగాను కేటాయింపును అధికంచేయాలని ప్లానింగు కమిషన్, జాతీయాభివృద్ధిమండలి కూడా నిర్ణయించినట్లు శ్రీ రాం సుభాగ్ సింగ్ అన్నారు. కేటాయింపును అధికంచేయడము ద్వారా నిర్వహించ వీలయిన మైనర్ ఇరిగేషన్ పథకాలకు చెందిన అభివృద్ధిపనుల జాబితాలు ఇతర వివరాలు సంపాదించేందుగా రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్రం కోరినట్లు కూడా ఆయన చెప్పారు.

మూడో ప్రణాళికలోగల మైనర్ ఇరిగేషన్ కేటాయింపు మొత్తాన్ని యావత్తూ ఒక్క ఏడాదిలోనే వాడుకున్నా సరేనని కేంద్రం రాష్ట్రాలకు తెలిపిందని దేశములో ఆహారోత్పత్తి అధికం చేయవలసిన్న అవసరం దృష్ట్యా యీ ఉత్తర్వులివ్వబడ్డాయని శ్రీ రాంసుభాగ్‌సింగ్ అన్నారు.

మూడో ప్రణాళికలో నిర్వహించిన మైనర్ ఇరిగేషన్ పనులను పూర్తిచేసే కొత్త పథకాలను పంపినా కూడా కేంద్రం తగు మొత్తాలు కేటాయించి వాటిని ఆమోదించగలదని ఆయన తెలియజేశారు. కాబట్టి యిప్పుడిక రాష్ట్రాలు కొత్త పథకాల్ని పంపడమే అవసరమని మైనర్ ఇరిగేషన్, భూసార పరిరక్షణ పథకాలకు కేంద్రము సర్వసహాయము చేస్తుందని ఆయన వాగ్దానం చేశారు.

గొర్రెల పెంపకము కేంద్రాలు

సైన్యములో పనిచేసేవారికి అవసరమైన దుస్తులకు ఉన్నిని, ప్రజలకు మాంసాన్ని తగినంతగా సమకూర్చడానికి వీలుగా భారత ప్రభుత్వము గొర్రెల పెంపకము కేంద్రాలపర్యాటు పథకాన్ని ఒకటి తయారు చేసినట్లు కూడా శ్రీ రాంసుభాగ్‌సింగ్ నేడు అన్నారు.

రాజస్థాన్‌లోని బాల్సుర్ కేంద్ర గొర్రెల పెంపకము కేంద్రాన్ని విస్తరించాలని భారత ప్రభుత్వము తలపెట్టిందనీ రెండు ఉపకేంద్రాలు సంగారెడ్డిలోని కులూలోను మద్రాసులోని కొడైకెనాల్‌లోను ఏర్పాటుకావాయనీ ఆయన వెల్లడించారు.

రాష్ట్రములోని వివిధ ప్రాంతాల్లో మరో 5 కేంద్రాలుకూడా స్థాపిస్తారట.

గొర్రెల పెంపకము కేంద్రాల ఏర్పాటు పైరాష్ట్రాల నుండి సూచనలను కేంద్రము ఆహ్వానించిందట. కేరళలో గొర్రెల పెంపకము అవకాశము తక్కువకాబట్టి అక్కడనుండి సూచనలు కోరలేదు.

ఈ గొర్రెల పెంపకము కేంద్రాల పథకం ఖర్చు మొత్తాన్ని కేంద్రప్రభుత్వమే భరిస్తుందని శ్రీ రాంసుభాగ్ సింగ్ అన్నారు.

పెద్ద ఎత్తుల్లోఉండే కొండ ప్రాంతాల్లో పెంపకానికి కూడా పనికివచ్చే గొర్రెల్ని కూడా విదేశాల నుండి తెప్పించుకోదలుస్తున్నట్లు శ్రీ సింగ్ వెల్లడించారు.

గొర్రెల పెంపకం కేంద్రాల పథకము అమలుకు ప్లానింగ్ కమిషన్ ఆమోదించిందని కూడా ఆయన చెప్పారు.

(చివరిపేజీ చూడుడు)

ఈ సమయంలో విద్యుచ్ఛక్తిని అనవసరంగా వాడకండి

ప్రధాని నెహ్రూతో చాగ్లా సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 9

లండన్‌లోని భారత హైకమిషనర్ ఎం.సి.చాగ్లా నేడు ప్రధానినెహ్రూను కలిశారు. జనవరి 8వ తేదీ నుండి చాగ్లా ఢిల్లీలో ఉన్నారు. వీరు బ్రిటన్ నుండి సైనిక సామగ్రిని కొనే విషయమై భారత ప్రభుత్వంతో సంప్రదించడానికి వచ్చారు.

దురాక్రమణకు సైనిక ఒత్తిడికి లొంగేది లేదు

చైనా ప్రధానికి ప్రధాని నెహ్రూ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జనవరి 9

చైనాతో సరిహద్దు వివాదాన్ని భారత దేశం శాంతియుతంగా పరిష్కరించుకోదలుస్తున్నా దురాక్రమణ లేక సైనిక ఒత్తిడివల్ల ఎట్టినిర్ణయాలు సైనా రుద్దదలుస్తే భారత ప్రభుత్వం అంగీకరించడానికి సిద్ధంగా లేదని ప్రధాని నెహ్రూ ఈనెల మొదటి తేదీన చైనా ప్రధానికి పంపిన లేఖలో స్పష్టము చేశారు.

చైనా ప్రధాని చౌ ఎన్ లైకి పంపిన లేఖకు సమాధానముగా ప్రధాని లేఖను వ్రాస్తూ పై విధంగా తెలిపారు. నేడు ఉభయ ప్రధానుల లేఖలు ప్రచురణకు విడుదల చేయబడినవి.

చైనా ప్రధాని తన లేఖలో "చైనా సరిహద్దు కావలా సైనికులు" ఉపసంహరించుకుంటున్న భూభాగాలను భారత సైనికులు ఆక్రమించకపోవడం ఇంతకు క్రితము ఉన్న స్థానాలలోనే ఉండాలని తలోగా పట్టుకోబడిన వ్యక్తుల విడుదల పరిహద్దులలో చెక్‌పోస్టుల ఎర్పాటు సైనిక దళాల ఉపసంహరణ మున్నగు అంశాలపై ఉభయదేశాల అధికారులు చర్చలు ప్రారంభించాలని సూచన చేశారు.

ప్రధాని నెహ్రూ చేసిన ఈ క్రొత్త ప్రతిపాదన ఉభయ దేశాల సైన్యాలు 1959 నవంబర్ 7వ తేదీ నాటి స్థితికి రెండువైపులా 20 కిలోమీటర్లు వెనక్కు వెళ్ళాలని పూర్వము చేసిన ప్రతిపాదన కన్నా అధ్వాన్నముగా ఉన్నదని తెలిపారు. 1962 సెప్టెంబరు 8వ తేదీ నుండి చైనా భారత భూభాగము సరిక్రొత్తగా దురాక్రమణ జరిపినట్టి పూర్తి ప్రాంతాన్ని భారతసైనికులు వదిలివేయాలని చైనాప్రధాని క్రొత్త ప్రతి

రేపు ప్రా॥ 2-0 గం॥ విడుదల

శాంతి నివాసమ్

శా: బాగేశ్వరరావు, శాంతారావు, రమణారెడ్డి, దేవిక, రాజసులోచన.

కమల్ టాకీస్

హైదరాబాద్

ఆటలు: 2-00, 7-30, 10-45

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనం

హైదరాబాద్.

1 జనవరి నుండి 10 ఫిబ్రవరి 1963 వరకు

మన జవాన్లకు దుస్తులు ఇతర సామాగ్రి

మన సైనికులు వారి కుటుంబాలకై దుస్తులు ఇతర సామాగ్రి సేకరణకు ఎగ్జిబిషన్ క్లబ్ వద్ద ప్రదర్శన రక్షణ కృషి కమిటీ ఒక స్టాలును ఏర్పరచినది. ప్రజలు ఈ దిగువ రకపు దుస్తులను స్టాలులో ఇవ్వవచ్చును:-

ఉన్నిదుస్తులు:-జర్సీలు వక్షస్థలము 38"/ 38"/ 40" పొడవు 23"/ 28" పాంట్స్:- 10-11" గ్లోవ్‌లు 8-8½ స్కార్ఫ్‌లు లేక మఫ్లర్‌లు 48"×9" క్యాప్ కాంఫోర్టర్లు లేక బాలక్లావా టోపీలు, బ్లాంకెట్‌లు, ఉన్ని రంగు బూడిదరంగుగా, ఎయర్ ఫోర్స్ బ్లూ, ఖాకీరంగు లేక సహజమైన రంగులలో ఉండవలెను.

సాధారణ వస్త్రములు:-ప్రతి దిండ్ల క్లిప్స్ 8'×1½' తెల్లనివి, ప్రతి బెడ్ షీట్లు (సాధారణమైన సింగిల్ సైజు) తెల్లనివి, పాజామాసూట్లు. ఈ దుస్తులు సాధారణముగా ఈ మూడు సైజులలో ఉండవలెను. పెద్దవి (5'-11" ఎత్తుకన్నా పెద్దగా ఉండే మనుష్యులకు సరిపోవునవి) మధ్యరకం (5'-4" నుండి 5'-11" ఎత్తు మనుష్యులకు సరిపోవునవి).

ఆహారము:- జున్ను, క్రాగే బాంబొలెట్లు, లోర్న్ విటా, టిన్నులలో కాఫీ పొడి, టిన్నులలో పాలపొడి, అల్మాండ్స్, వాల్నాండ్స్, వాల్‌నట్స్, జీడి మామిడి, బిస్కెట్లు, పిప్పరమెంట్లు (లాజెంజర్స్, లెమన్ డ్రాప్స్ వగైరా).

వినోద వస్తువులు:- బ్యాటరీ రేడియో సెట్లు (ట్రాన్సిస్టర్లు) ఇండోర్ ఆటవస్తువులు, స్పోర్ట్స్ గియర్, పత్రికలు, పుస్తకాలు.

టాయిలెట్ వస్తువులు:- సబ్బులు, తలనూనెలు, టూత్ పేస్టు, దంతపు బ్రష్‌లు.

చిల్లర సామగ్రి:- బాల్ పాయింట్ పెన్నులు, ఫోన్ పెన్ కలములు, శస్త్ర చికిత్సకు బనికివచ్చు ఉన్ని.

క్యాండేజి సామానులు:- బ్రియాగులర్ బేస్ 4'-7" సైజు 8', పొడవు 5' వెడల్పు 2"½, 8", 4"½.

Your drink tastes better in...

సగర్వంగా సేవచేయుచున్న ప్రదేశములు:

19. గ్రిక్ బార్, ముషీరాబాద్ హైద్రాబాద్; 20 కవిరాజ్ బార్ పార్క్‌లేన్, సికింద్రాబాద్; 21. బాక్సింగ్ డైనీస్ బార్ సరోజినీదేవి రోడ్, సికింద్రాబాద్; 22. క్వాలిటి బార్, సరోజినీదేవి రోడ్, సికింద్రాబాద్; 23. పెర్షియన్ హోటల్ అండ్ బార్, వల్లభాయిపటేల్ రోడ్, సికింద్రాబాద్; 24. కె. స్వామి వైన్ షాప్, యెర్రగడ్డ, హైదరాబాద్.

దర్శించండి:

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము

జనవరి 1 నుండి ఫిబ్రవరి 10 వరకు

నేడు స్త్రీల రోజు

ఎగ్జిబిషన్‌లో స్త్రీలకు మాత్రమే ప్రవేశముగలదు.

తదుపరి స్త్రీల రోజు 17-1-63 గురువారం

జాతీయరక్షణనిధికు: 25,000/- విరాళమునకు తోడ్పడండి.

(Ex 63-18)

బుగాండా ప్రభుత్వం రాజీనామా నివ్వాలని తీర్మానం

కంపాలా, జనవరి 9

బుగాండా పార్లమెంటుకు చెందిన యెన్నికయిన సభ్యులు బుగాండా ప్రధాని మైకేల్ కింటూ అతని ప్రభుత్వమూ రాజీనామా ఇవ్వాలని తీర్మానం చేశారు. బుగాండాలోని పరిమిత అశాంతిని తొలగించే శక్తి ప్రభుత్వంలో లేదని బుగాండా పార్లమెంటు యెన్నికయిన సభ్యుల సంఘాధ్యక్షుడు ఎ. తమూలే ప్రకటించాడు.

TO WHOMSOEVER IT MAY CONCERN

My client Smt. D. Sulochana W/o Shri Vaidyanath Rao has entered into an agreement of sale with respect to H. No. 3466 New 4-3-49 situated at Mission School Street Secunderabad with the owners Smt. Reventhula Lingamma and others. The sale is to be completed and concluded before the 15th of January 1963. Any person who has any claim, interest, share, easement right or any other right whatsoever in-respect of the said house or any part thereof in whatever nature it may be; should inform me or my client within six days of this notice and also produce necessary documents etc. to substantiate the said contention if any. After the expiry of the said period of 6 days no claim or objection shall be entertainable and my client would proceed for the completion of the sale transaction.

(M. L. GANU B.A.LL.B)
Adocate.

హైదరాబాద్ పీలుపు



కవిరాజ్ పండిత్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి ని

సంప్రదించండి:

గుండెజబ్బు, నరముల బలహీనత, అజీర్ణవ్యాధులు, వెన్నుతు చెడిపోవుట, నుమిళము, హిస్టీరియా, మధుమేహము, లుకోడర్మా, బోదకాళ్ళు, భగందరవ్యాధి, ఉబ్బసము, మూలవ్యాధి, సిపన్ మొదలగు దీర్ఘవ్యాధుల నిర్మూలనకు-

హైద్రాబాదు నందు ప్రతి నెల 11 తేది.

ఈ 10 నుండి సా॥ 4-00 వరకు.
శాన్ మహల్ హోటల్,
కింగ్ కోఠిరోడ్. (ఫోన్: 8840)

పై పక్షయముల గమనించి వారి సలహా పొందండి.

నిర్ణీతకాలం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేయుదురు.

NAVARATNA KALPA
Pharmacy,
Jullundur City (India)

తరుణము మించిపోనీయకండి

ఆక్షన్ సేలు

18-1-1963 ఆదివారము
10 గంటలకు ఉదయము

ఇసామియాబజార్, సుల్తాన్ బజార్‌కు సమీపమున కుర్మిగూడలో ఎమ్. ఎల్. శాంతాబాయి బంగ్లా వద్ద గల 11 మర్లీలు చిన్న చిన్న యిండ్లు విడివిడిగా వేలంలో అమ్మబడును. కాబట్టి ఈ అనుకూల సమయమును గమనించి మీరు మీ యిష్టప్రకారమైన ప్లాటులను కొనవలెనని కోరుచున్నాము.

వివరములకు:

(1) షా అండ్ కంపెనీ
పబ్లిక్ ఆక్షనర్స్
సెంట్రల్ ప్రాపర్టీ కార్పొరేషన్ లిమిటెడ్, హిమాయత్‌నగర్,
టెలిఫోన్: 85849.
లేక

(2) ఆంధ్రప్రదేశ్
పబ్లిక్ అండ్ గవర్నమెంటు
ఆక్షనర్సు
ఈసామియాబజారు
హైదరాబాద్ వారి వద్ద
తెలిసికోగలరు.

"దురమున జయము గొనుటకై నరపతులకు వలయు హింసనం బెట్టును దత్పరిహారణ స్థానములును ధరణీశ్వర కలవు సెప్పెదను వినుము వానిన్."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

10 జనవరి 1963

గురువారము

సిరిమావో రాయబారం

—(0)—

పెకింగులో చైనా కమ్యూనిస్టు నియంతలతో సంప్రదింపులు జరిపిన తరువాత సిలోన్ ప్రధానమంత్రిణి శ్రీమతి సిరిమావో బండార్ నాయకే యీరోజు సాయంకాలము ఢిల్లీ నగరము చేరనున్నారు. రేపు ప్రొద్దున ఆమె భారత ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూను కలసి చర్చలు ప్రారంభించగలదు. పెకింగునుండి బయలుదేరడానికి ముందు సిలోన్ ప్రధానమంత్రిణి కమ్యూనిస్టు నియంతలతో కలసి చేసిన ప్రకటనలలో కొలంబో ప్రతిపాదనలను చైనా ప్రభుత్వము హర్షించినట్లు తెలియజేయబడినది. ఈ ప్రతిపాదనలలో యేమిఉన్నదో తెలియదు. అందుచేత ప్రస్తుతము ఆప్రతిపాదనలను గూర్చి వ్యాఖ్యానము చేయుటకు అవకాశము లేదు. కాని కొన్ని వాస్తవికాంశములను యీ సందర్భమున ఉద్ఘాటించక తప్పదు.

కొంతకాలముక్రింద సిలోన్ ప్రధాన మంత్రిణి ప్రతినిధి యొకరు ఢిల్లీకివచ్చి యీప్రతిపాదనలను శ్రీ నెహ్రూకు అందజేసినారు. అయినప్పటికిని యీ ప్రతిపాదనలు రహస్యముగానే ఉంచబడినవి. ఒకానొక సమావేశములో ప్రసంగించుచు శ్రీ నెహ్రూ యీ ప్రతిపాదనలు అస్పష్టముగా నున్నవని తెలిపినారు. అంతేగాక సిలోన్ ప్రధాన మంత్రిణితో సంప్రదింపులు జరుపకముందు వీని నిని గూర్చి వ్యాఖ్యానించుట మర్యాదకాదనిగూడ శ్రీనెహ్రూ వెల్లడి చేసియుండిరి. మొత్తము మీద గడచిన కొన్ని వారాల సంఘటనలను పరిశీలించినప్పుడు యీప్రతిపాదనలు తృప్తికరముగా లేవేమోనని తెలియుచున్నది. కొలంబో సమావేశములో పాల్గొనిన రాజ్యాల ప్రతినిధులలో యెక్కువ మంది అనేక కారణాల వలన చైనా పట్ల కొంత పక్షపాతము చూపించినట్లు అనుమానములు ప్రబలియున్నవి. విదియనాడు కనబడనిచంద్రుడు తదియనాడు తప్పక కనబడగలడనిఒకసామెత. కొలంబో ప్రతిపాదనల స్వరూపమేదో త్వరలోనే వెల్లడికాగలదు. చైనా ముష్కరుల దురాక్రమణతో భారతజాతి యెన్నడును ఒప్పందము కుదుర్చుకొనజాలదు. దురాక్రమణ సంపూర్ణముగా ఉపసంహరింపబడనంత వరకు చైనా నియంతలతో యెటువంటి సంప్రదింపులు సాధ్యము కాజాలవు. చైనా అధినేతల కల్ల బొల్లి మాటలు భారత ప్రభుత్వానికి బాగుగా తెలిసియున్నవి. నీతినియమాలు చైనా ప్రభుత్వానికి తెలియని పరమ రహస్యాలు-పైకి అన్నియును తీయనిమాటలు చెప్పినప్పటికిని ఆచరణలో యెటువంటి రాక్షస కృత్యాలకైనను చైనా వెనుదీయదని యీమధ్య విశ్వాసఘాతుకమైన చైనా చర్యలు నిరూపించినవి. శుష్క ప్రియాలకు భారతజాతి మరొక పర్యాయము మోసపోజాలదు.

భారత సరిహద్దుమీద చైనా దురాక్రమణ గావించినది. ఈ సత్యమును కొలంబో రాజ్యాలు గుర్తించి యీ దురాక్రమణ ఉపసంహరణకు మొట్టమొదట కృషిగావించ వలసియుండును. అది జరుగనంతవరకు చైనా ఇండియాలను ఒకచోట చేర్చవలెనను కృషి సఫలము కాజాలదు. కొలంబోసమావేశములో ప్రసంగించుచు ఈజిప్టు ప్రతినిధి ఉద్ఘాటించిన ఒక సూత్రమును అందరును ఆమోదించవలసియుండును. సైనిక చర్యలఫలితముగా, దురాక్రమణ ఫలితముగా లాభాలనుపొందు శక్తుల సహించుట సాధ్యముకాదని ఈజిప్టు ప్రతినిధి శ్రీ అలీసాబీ అప్పుడు స్పష్టీకరించిరి. ఈసూత్రమును కొలంబో రాజ్యాలు తమ ప్రతిపాదనలలో యెంతవరకు పాటించినవో తెలియదు. దొంగను, దోచుకొనబడిన వానిని ఒకే త్రాసులో తూచుట సాధ్యముకాదు, గొడమీది పిల్లి వాటముగానుండు విధానము తటస్థ విధానము కాజాలదు; రాక్షస శక్తులకు బెదరి వారికి అనుకూలముగా నుండు విధానము తటస్థ విధానము కాజాలదు; స్పష్టముగా దురాక్రమణ కనిపించునప్పుడు దానిని గుర్తించక పోవుట సరియైన పద్ధతి కాజాలదు.

సిలోన్ ప్రధాన మంత్రిణికి, ఘానా న్యాయమంత్రికి, అరబ్ రిపబ్లిక్ కౌన్సిల్ అధ్యక్షునికి భారత ప్రభుత్వము తగుమర్యాదతో స్వాగతము నీయగలదు. వారు చెప్పినసంగతులను శ్రద్ధతో ఆలకించగలదు; వారు చేసిన ప్రతిపాదనలను జాగ్రత్తగా పరిశీలించగలదు. కాని భారత జాతికి అవమాన కరమైన పద్ధతిలో చైనా కమ్యూనిస్టు ముష్కరులతో చర్చలకు భారత ప్రభుత్వము అంగీకరించజాలదు. చైనా మాటలునమ్మి భారత దేశము మరొక పర్యాయము మోసపోజాలదు. జరిగిన దురాక్రమణ పూర్తిగా ఉపసంహరించిన తర్వాతనే చైనాతో యేవిధమైన సంప్రదింపులైనను జరుగగలవు.

ఐరోడాలో తయారైన గ్లూకోజ్ ఇంజక్షన్‌లు

ఆర్గురు మరణించిన సంఘటనపై దర్యాప్తు

అహ్మదాబాద్, జన 9

ఐరోడాలో తయారైన గ్లూకోజ్ ఇంజక్షన్‌లు కొన్ని ఆసుపత్రులలో యివ్వగా గత వారంలో ఆర్గురు చనిపోయిన సంఘటనలపై ప్రభుత్వము విచారణ జరిపిస్తున్నట్లు గుజరాత్ ఆరోగ్య మంత్రి శ్రీ మోహన్‌లాల్ వ్యాస్ తెలియజేశారు.

ఆకాశవీధిలో బాంబు ప్రయోగం

అక్రా, జనవరి 9

గత రాత్రి అక్రాలో జరిగిన ఒక బహిరంగ సభలో జనమీద బాంబు ఒకటి విసరబడింది. చాలా మంది గాయపడ్డారు. ఈ సంఘటన సందర్భముగా ఒకడు అరెస్టయ్యాడు.

ఈసమావేశానికి ఘానాఅధ్యక్షుడు డా॥ ఎన్క్రుమాకూడా హాజరై వెళుతుండగా బాంబు సంఘటన జరిగింది.

జాతీయ బొగ్గు అభివృద్ధి సంస్థ

ఇప్పటికి 8[illegible] మంది జూనియర్ టెక్నీషియన్లకు శిక్షణ

న్యూఢిల్లీ, జన 9

జాతీయబొగ్గు అభివృద్ధి సంస్థ ఇంతవరకు 829 మంది జూనియర్ టెక్నీషియన్‌లకు తనబడు గనిప్రత్యేకశిక్షణ పాఠశాలలో తర్ఫీదు యిచ్చిందని తెలుస్తున్నది.

ఒక్క క్రిందటి సంవత్సరములోనే ఫిట్టర్లు, చార్జిమేన్, సిర్దార్స్, సర్వేయర్లు మొదలయిన అన్నివర్గాలలోను మొత్తం 815 మందికి శిక్షణ ఇచ్చింది. ఇంతవరకు ఉత్తీర్ణులయిన శిక్షణార్థులందరూ, ఈ జాతీయ బొగ్గు అభివృద్ధి సంస్థలోనే ఉద్యోగాలలో నియమితులయినారు.

8[illegible] మంది మైనింగ్ ఇంజినీర్లను ఈ సంస్థ అప్రెంటిస్ షిప్‌కు తీసుకుంది. వీరిలో 54 మంది ఈసంస్థలోనే ఉద్యోగాలలో నియమితులయినారు. మిగతా వారు తమ అప్రెంటిస్ షిప్‌పూర్తి చేస్తున్నారు.

ఇంతవరకు అప్రెంటిస్‌లయిన మైనింగ్ యింజినీర్లు 28 మందికి విదేశాలలో శిక్షణ యిచ్చారు. వీరిలో 10 మంది ఈ సంస్థ విదేశ శిక్షణావధకము క్రింద యునైటెడ్ కింగ్‌డంకు వెళ్ళారు. ఇండో-ఫ్రెంచ్ సాంకేతిక సహకార కార్యక్రమము క్రింద మరో పదిమంది ఫ్రాన్సుకు వెళ్ళారు.

ఇతర వర్గాలలో 27 మంది ఆఫీసర్లను పశ్చిమ విదేశాలకు పంపారు. వీరిలో యిద్దరు జాతీయ బొగ్గు అభివృద్ధి సంస్థ విదేశ శిక్షణ పథకము క్రిందయునైటెడుకింగ్‌డంకు వెళ్ళారు. కొలంబో ప్రణాళిక, చతుర్థ సూత్రి కార్యక్రమము, ఉత్పత్తిదారుల శిక్షణ పథకము పశ్చిమ జర్మనీ విశ్వవిద్యాలయాల విద్యార్థుల సంఘము, యితర ఉపకార వేతనాల పథకాలు, జాతీయ ఉత్పత్తివ్యవహారాలసంఘంచేపర్పాటు చేయబడిన పథకము మొదలైన వాటి క్రింద మిగతా వారికి శిక్షణసమకూర్చబడింది.

పశ్చిమ గోదావరి జిల్లాలో 8 లక్షలకు పైగా సేకరణ

ముఖ్యమంత్రికి 10 లక్షలు ఇవ్వాలని నిర్ణయం

ఏలూరు, జన 9

పశ్చిమ గోదావరి జిల్లాలో రక్షణ నిధి వసూళ్ళు రు. 8896579లకు చేరినట్లు కలెక్టర్ శ్రీ జి. ఆర్. నాయర్ తెలియజేశారు. ఈ వగదు వసూళ్ళు కాక 8207 గ్రాముల బంగారంకూడా చేకూరిందట.

జిల్లా అంతటా రక్షణనిధి ఇతోధికంగా వసూలు చేయడానికికృషి జరుగుతున్నది. జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఎ. బాపనీడు ఇటీ ప్రకటనచేస్తూ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి జనవరి 29, 24 తేదీల్లోజిల్లా పర్యటనకువచ్చినప్పుడు పదిలక్షలు నిధి సమర్పించాలని నిర్ణయించామని తెలిపారు.

వనపర్తి ప్రాంతములో 16వేలకు పైగా సేకరణ

రక్షణ నిధికయి గ్రామప్రజల ముందంజ

వనపర్తి, జనవరి 9

జనవరి 6, 7 తేదీలలో శ్రీయుతులు కె. రామచంద్రారెడ్డి, (జిల్లా పరిషత్ చైర్మన్) శ్రీ వి. వెంకటాచలం (తహశీల్దార్), శ్రీ యం. జగన్నాథరెడ్డి (పంచాయతి సమితి అధ్యక్షులు), శ్రీ కె. రామచంద్రయ్య (డి.డి.ఓ.) తదితర రక్షణనిధి కమిటీ సభ్యులు, మొత్తము ఆరుగ్రామాలలో పర్యటించి, రు. 5000లు రక్షణనిధికై విరాళములు సేకరించిరి. గ్రామప్రజల ఉత్సాహముచూచి, శ్రీ కె. రామచంద్రారెడ్డి, ప్రశంసించిరి.

కొద్దిరోజులక్రితము వనపర్తి రక్షణ నిధి కమిటీవారు గ్రామాలలో పర్యటించి, ప్రజలకు దేశరక్షణ బాధ్యతను గురించిచెప్పి, రు. 16,118-28లు విరాళములను రక్షణ నిధికయి సేకరించగల్గినారు.

ఇంతకు పూర్వము సేకరించినవిరాళములు మినహా పై మొత్తమును రక్షణ నిధికయి వసూలయింది.

వనపర్తి పంచాయతీ సమితికి మొత్తము ఒకలక్ష రూపాయలు రక్షణ నిధికి విరాళముగా టార్గెటునిర్ణయించబడినది. ఈ మహాపాతమునకు ముందే పై మొత్తాన్ని సేకరించగలమనినవనపర్తి రక్షణ నిధి కమిటీ వారు విశ్వసించుచున్నారు. (ఒ.వి.)

జాతీయ రక్షణ నిధికి కర్ణాభరణం

అలహాబాదు, జనవరి 9

ఆనందభవనమువద్ద జరిగిన విద్యార్థుల సమావేశములో జాతీయరక్షణ నిధికయి ఒక విద్యార్థిని తన కర్ణాభరణాన్ని ప్రధాని నెహ్రూకు ఇచ్చింది. మరో బాలిక తన బంగారుఉంగరాన్ని ఇచ్చింది.

ఆల్బర్టు రీడింగ్ రూం ఖరీదనాలు

రామకృష్ణా మఠం వారికి అప్పగింత

హైదరాబాదు, జన 9

ఆల్బర్టు రీడింగ్ రూం యిప్పుడు పని చేయడంలేదు కాబట్టి సికింద్రాబాద్‌లోని ఆల్బర్టింగ్ రూం ఆవరణను రామకృష్ణా మఠానికి అప్పగించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నిర్ణయించింది.

1880లో ఆ స్థలాన్ని భవనాన్ని ప్రభుత్వము ఆల్బర్టు రీడింగ్ రూంకు కేటాయించింది. ఇప్పుడాసంస్థ పనిచేయడములేదు కాబట్టి ఆ భవనాలను తమకిప్పించాలనిందిగా రామకృష్ణమఠం వారుకోరారు. ఇదేఆవరణలోనున్నట్లుగా రామకృష్ణమఠంవారు ఉచితవసతిగలయాన్ని, అనుమతిని నిర్వహిస్తున్నారు. ఇక్కడ ఒక హాస్టల్ కూడా నిర్వహించాలని రామకృష్ణమఠము వారు తలపెడుతున్నారు.

గణపవరం కాజ్వే నిర్మాణం

నల్గొండ జిల్లా పరిషత్తుచే 7 వేలు మంజూరు

నల్గొండ, జన 9

గణపవరంవద్ద కాజ్వే నిర్మాణానికై 37 వేల రూపాయలు నల్గొండ జిల్లా పరిషత్తు మంజూరు చేసింది.

మునుపు జిల్లా బోర్డు అధీనములో ఉన్నరోడ్లు ఇప్పుడు పరిషత్తులు, సమితులు నిర్వహిస్తున్నందున వాటి నిర్వహణ ఖర్చులకై రెండోకిస్తీగా జిల్లా పరిషత్తుకు రాష్ట్ర ప్రభుత్వము 1.7 లక్షలు మంజూరు చేసినట్లు తెలుపబడింది.

వివిధ బ్లాకుల్లోను 60 మైళ్ళ నిడివి రోడ్లను అభివృద్ధి పరచాలని ఆర్థిక సాయీసంఘం నిర్ణయించింది కూడా.

ఈ కార్యక్రమం క్రింద గైకొనబడే రోడ్లు ఇవి: కాటిపోల-దేవరకొండ, దేవరకొండ ముదిగొండ, అరవపల్లి-భాగిరెడ్డి గూడా, దురాజ్‌పల్లి-పిలిగారెడ్డిపాలెం, బరకత్ గూడెం రామచంద్రాపురం, హుజూర్ నగర్-మేళ్ళచెరువు, జేతోలు-బరకత్ గూడెం, గుడ్డిమల్కాపూర్-పర్వేలు.

కాశ్మీర్ అంతటా నీరు గడ్డకట్టినచలి

సరిస్సులూ, వాగులూ, పంటబోదెలూ అన్నింటా మంచుగడ్డ

శ్రీనగర్, జనవరి 9

గత వారముదిగాలుగా శ్రీనగర్‌తో పాటు కాశ్మీర్ యావత్తూ అతి శీతల పరిస్థితులకు లోనవుతున్నది.

అనేక కొండ వాగులు గడ్డకట్టాయి. నీలాగాంగ్, గంగాంగ్ విష్ణుపాదమున్నగు సరస్సులు కూడా గడ్డకట్టిపోయాయి.

శ్రీనగర్‌లో ప్రఖ్యాతమైనదాల్ సరస్సులో కొంతభాగము కూడా మంచుగడ్డ అయినది. బోట్లు నడవడం కష్టమవుతున్నది.

గ్రామ ప్రాంతాల్లోకూడా పొలాల్లోను, పంటకాలువల్లోను నీరు గడ్డకట్టి గాజువలకలవలె కనిపిస్తున్నాయి.

ఈనాడు దేశభక్తులు అవసరం

నెల్లూరులో ఆచార్య రంగా ప్రస్తావన

నెల్లూరు, జన 9

ప్రస్తుత సమయంలో రక్షణ నిధికి విరాళాలివ్వడముకన్న దేశానికి అవసరమైనవారు దేశభక్తులని స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు ఆచార్య ఎన్. జి. రంగా అన్నారు.

ఆచార్య రంగా నిన్న ఇక్కడికి వచ్చారు. జాతీయ రక్షణ నిధికి యివ్వబడే విరాళాలన్ని స్వచ్ఛందముగా ఇవ్వబడినవై ఉండాలనీ ముఖ్యమంత్రి పేరిటగాని ప్రధాన మంత్రి పేరిటగాని యీ విరాళాలు ఉండరాదనీ ప్రభుత్వము పేరిటనో లేదా రాష్ట్రపతి పేరిటనో రక్షణ నిధి విరాళాలు నిర్వహించబడాలనీ ఆయన పేర్కొన్నారు.

వ్యక్తిగతముగాగాని తమ పార్టీ పేరిటగాని విరాళాలు సేకరించవలదని ఆచార్య రంగా స్వతంత్ర పార్టీవారిని కోరారు. కాని విరాళాలు వసూలు చేస్తున్న అధికారిక వ్యక్తులకు సాయపడాల్సిందిగా ఆయన సూచించారు.

నాగార్జున కళాశాల విద్యార్థుల విరాళము

నల్లగొండ, జన 9

నాగార్జున కళాశాల విద్యార్థులు రక్షణనిధికై రూ 2118 లు ఇచ్చారు. కాలేజి విద్యార్థి సంఘాధ్యక్షుడు శ్రీ వి. మల్లారెడ్డి తమ విరాళాన్ని ఒక కరెన్సీనోట్లహారంగా తయారుచేసి ముఖ్యమంత్రిని అలంకరించడము ద్వారా సమర్పించారు.

మున్సిపల్ సిబ్బంది వసతివాడకు శంకుస్థాపన

నల్గొండలో ముఖ్యమంత్రికి పౌరసన్మానం, టౌన్‌హాల్ ప్రారంభోత్సవం

నల్గొండ, జన 9

గత ఆదివారమునాడు యిక్కడ టౌన్ హాలులో జరిగిన బహిరంగ సభలో రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డికి స్థానిక మున్సిపాలిటీ పౌరసన్మానము చేసింది. పట్టణ మున్సిపల్ చైర్మన్ శ్రీ టి. వెంకట నారాయణ (మున్సిపాలిటీ తరపున) పౌరసన్మాన పత్రాన్ని ముఖ్యమంత్రికి సమర్పించారు.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి తమకు మున్సిపాలిటీ జరిపిన గౌరవానికి కృతజ్ఞతలు తెలుపుతూ నల్లగొండ జిల్లాలో నాగార్జునసాగర్ ప్రాజెక్టుపనున్న కారణాన నల్లగొండ పట్టణమునకున్న ప్రాముఖ్యము పెరిగిందన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. మున్సిపల్ చైర్మన్‌లకు మున్సిపాలిటీలకు ఎగ్జిక్యూటివ్ అధికారాలను యొక్కువ యివ్వడానికి మున్సిపల్ ప్రాంతాలలోని కాపన పత్యులకు ఆయా మున్సిపాలిటీలలో ఎక్స్‌అఫీషియో సభ్యత్వము కల్పించుటకు వీలుగా మున్సిపల్ చట్టాన్ని సవరించాలన్న ప్రతిపాదనను ప్రభుత్వము పరిశీలిస్తున్నదని చెప్పారాయన.

సన్మాన సభలోనే నల్లగొండ మున్సిపాలిటీ తెలిపిన డిమాండ్లను ప్రస్తావించి వాటిని ప్రభుత్వము సానుభూతితోపరిశీలించి తగువర్యలు తీసుకోగలదని ముఖ్యమంత్రి తెలియజేశారు రాష్ట్రములోని ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్స్ ఆస్పత్రిలోనూ 8 పండల పడకలు యేర్పాటు చేయుటకు ప్రభుత్వము సంకల్పించిందని ముఖ్యమంత్రి తెలిపారు. జాతీయ రక్షణ నిధికి రాష్ట్రములో వసూలవుతున్న విరాళాలను గురించి ముఖ్యమంత్రి ప్రస్తావించి ముఖ్యమైన సమస్యలలో ఆరుగుతున్న నధిపేకరణ పోత్సాహకరంగా లేదన్న అభిప్రాయాన్ని వెల్లడిస్తూ జాతీయ రక్షణ నిధికి విరివిగా భూరి విరాళాలిచ్చి యుద్ధకృషికితోడ్పడవలసిందని సభలో విజ్ఞప్తి చేశారు.

నగర మున్సిపల్ వైస్ చైర్మన్ డా॥ మహ్మద్ అన్వారీ వందన సమర్పణ చేశారు.

నల్లగొండ మున్సిపల్ ఉద్యోగుల కాలనీ శంకుస్థాపన

నగర మున్సిపాలిటీ మున్సిపల్ ఉద్యోగులకొరకు రూ40వేల ఖర్చుతో యిక్కడ నిర్మించతలచిన కాలనీకి రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి గత ఆదివారమునాడు శంకుస్థాపన చేశారు. మున్సిపాలిటీ క్రింద పనిచేయు పారిశుద్ధ్య సిబ్బందికొరకు యీ కాలనీలో 40 ఇండ్లు నిర్మించబడతాయి.

నల్లగొండలో రూ40వేల ఖర్చుతో నిర్మించబడ్డ పురమందిరానికి ముఖ్యమంత్రి అదేరోజున ప్రారంభోత్సవము చేశారు.

జిల్లా బ్లాక్ పౌరరక్షణ కమిటీ సమావేశం

నల్లగొండ టౌన్‌హాలులో గత ఆదివారమునాడు జరిగినజిల్లా, బ్లాక్ పౌరరక్షణ కమిటీ సమావేశములో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రసంగిస్తూ రక్షణ నిధికి వసూలయ్యే విరాళాలమొత్తాలు దుర్వినియోగము కాకుండా చూడవలసిందని కమిటీ సభ్యులకు హితవు చెప్పారు. రక్షణ నిధికి విరివిగా భూరివిరాళాలు సేకరించుటకై కమిటీ సభ్యులు ప్రత్యేకించి కృషిచేయాలన్నారు. దేశరక్షణ నిధికి ఉదారముగా విరాళాలిచ్చిన నల్లగొండ పౌరులను ప్రధాని శ్రీ నెహ్రూ అభినందించారన్నారాయన. వస్తువుల ధరలు పెరగకుండాను అధికారోత్పత్తి జరిగేందుకు తగినంత శ్రద్ధతీసుకొని కృషిచేయాలని జిల్లా పౌరరక్షణ కమిటీ సభ్యులకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

సమావేశ ప్రారంభములో నల్లగొండ కలెక్టర్ శ్రీ అల్లయార్ ఖాన్ జిల్లా రక్షణ కమిటీ సభ్యులను ముఖ్యమంత్రికి పరిచయము చేశారు. జిల్లా పౌర రక్షణ కమిటీ ఉపాధ్యక్షులు శ్రీ జి. ఎస్. రెడ్డి వందన సమర్పణ చేశారు.

బిహార్‌లో 2 కోట్లకు పైగా రక్షణ నిధి

లక్ష గ్రాములకు పైగా బంగారం కూడా

పాట్నా, జన 9

బిహార్ రాష్ట్ర జాతీయ రక్షణ-పైనిక సంక్షేమ నిధినిమిత్తం డిసెంబరు ఆఖరువరకూ సమకూడిన నగదు విరాళాల మొత్తము రు. 18 28428 లున్నాయి. మరో 1 0981 గ్రాముల బంగారము కూడా సమకూరింది.

జనవరి 8 వరకు ముఖ్యమంత్రి జనవద్ద చెల్లించబడిన విరాళాల మొత్తము రు. 8004201 ఉన్నాయి.

ఢిల్లీ చిత్రకళా సంఘం

ప్రధానికి రు 2500 సమర్పణ

న్యూఢిల్లీ, జన 9

ఢిల్లీలోని సాంస్కృతిక సంస్థ చిత్రకళా సంఘము వారు నేటి ఉదయము ప్రధాని శ్రీ నెహ్రూ నివాసమందు ఒక ప్రదర్శనము ఏర్పాటుచేసి జాతీయ రక్షణనిధి నిమిత్తము రు2500 ప్రధాని నెహ్రూకు సమర్పించారు

ఢిల్లీ పాఠశాల విద్యార్థులు, బయట విద్యార్థులు కూడా చిత్రించిన ప్రధాని నెహ్రూ చిత్రాలను యీ సంఘము వారు నేడు శ్రీ నెహ్రూకు చూపించారు.

శ్రీ నెహ్రూతన ఇంటిలోని ఉద్యానములో కొంతసేపు బాలచిత్రకారులతో గడిపారు.

ఖమ్మంపట్టణానికి మంచినీటి సరఫరా స్కీం

తయారవుతున్నదని రాష్ట్రమంత్రి శ్రీ ఆలపాటి సన్మానసభలో వెల్లడి

ఖమ్మం, జన 9

ఖమ్మంలో గత శుక్రవారంనాడు జరిగిన సభలో రాష్ట్ర మున్సిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యకు మున్సిపాలిటీతరపున పౌరసన్మానం జరిగింది. రాష్ట్ర మంత్రి శ్రీ ఆలపాటి తమకు జరిగిన సన్మానానికి కృతజ్ఞతలు తెలుపుతూ చైనా దురాక్రమణను ప్రతిఘటించుటకై దేశంలో జరుగుతున్న కృషికి ప్రతిస్పందనగా వివిధ రీతుల సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు

ప్రభుత్వం మంజూరుచేసిన రూ 8 లక్షల ఋణాన్ని మున్సిపాలిటీ వినియోగించుకోకపోతిమ, మున్సిపాలిటీ తలపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమయ్యే ధనాన్ని మరుపు పెట్టడానికి యెవరూ ముందుకు రాకపోతే అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ నిలిచిపోతుందన్నారాయన. పన్నులు యివ్వవలసినవారి వద్దనుంచి పన్నులను వసూలుచేయకపోతే మున్సిపాలిటి అవసరాలు తీరడానికి మున్సిపల్ ఖజానాలోని నిల్వయేమి వుండదని మున్సిపల్ వ్యవహారాల మంత్రి చెప్పారు.

ఖమ్మం పట్టణానికి ముఖ్యంగా కావలసిన మంచినీటి సరఫరా పథకాన్ని ప్రస్తావించి ఈ సందర్భంలో ప్రభుత్వ యింజినీర్లు రూ 15 లక్షలు ఖర్చుకాగల మంచినీటి సరఫరా పథకాన్ని రూపొందిస్తున్నారన్నారు.

రాష్ట్రమంత్రి శ్రీ ఆలపాటికి పట్టణ మున్సిపాలిటీ తరపున మున్సిపల్ చైర్మన్ శ్రీ హెచ్ లక్ష్మయ్య సన్మానపత్రాన్ని అందజేశారు.

పెద్దిరెడ్డిగూడెం గ్రామాలలో నిధిసేకరణ

పెద్దిరెడ్డిగూడెం గ్రామంలో రక్షణ నిధికి రూ 6 వేల వరకు విరాళాలు సమకూరినాయి ఈవిరాళాలు ఖమ్మం కలెక్టర్ శ్రీ అసదుల్లాసయ్యద్ జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ కె. వెంకటరావు ప్రభృతులకు సమర్పించబడ్డాయి.

యు.పి. మంత్రివర్గ విస్తృతి

ముఖ్యమంత్రి శ్రీ గుప్త సమర్థన

లక్నో, జన 9

ఉత్తరప్రదేశ్ మంత్రివర్గ విస్తృతిని గురించి ముఖ్యమంత్రి శ్రీ సి.బి.గుప్త సమర్థించారు.

ఉత్తర ప్రదేశ్‌లో మంత్రివర్గము చాలా పెద్దదిగాఉందని ప్రతిపక్షాలు మంత్రులసంఖ్యను తగ్గించాలని కోరుతున్న విషయాన్ని విలేఖరులుప్రస్తావించగా శ్రీ గుప్త తక్కువ మంది తోటి పరిపాలనాన్ని నిర్వహించేమాటకువస్తే ఒక్కరితోనయినా నిర్వహించవచ్చు లేదా మంత్రులులేకుండా అధికారులతోనే నిర్వహించవచ్చు, అయితేఅప్పుడు పరిపాలనాన్ని వదులుతోవలసి వస్తుంది అన్నారు.

వీరేశలింగం పంతులుకు డా॥ గోపాలరెడ్డి జోహార్లు

రాజమండ్రి, జన 9

కేంద్ర సమాచారమంత్రి డా॥ వి. గోపాలరెడ్డి గత ఆదివారమునాడు వీరేశలింగం గార్డెన్స్‌ను ప్రభుత్వము నిర్వహిస్తున్న మహిళా శరణాలయాన్ని సందర్శించారు. శరణాలయము అధ్యక్షురాలు శ్రీమతి అద్దేపల్లి విజ్ఞానసుందేవాని, కమిటీసభ్యుడు శ్రీ దామెర్ల వెంకటరావు స్వాగతమిచ్చారు.

వీరేశలింగం దంపతులు సమాధి చేయబడిన ప్రదేశాన్నికూడా డా॥ గోపాలరెడ్డి సందర్శించి జోహార్లర్పించారు. వచ్చేసంవత్సరము 1964-65 లో వీరేశలింగం పంతులుపై డాక్యుమెంటరీ నిర్మాణానికి కేంద్రప్రభుత్వం ధనము కేటాయించిందని కూడాఆయన యీ సందర్భంగా తెలిపారు.

అఖిలభారత తెలుగు రచయితల ద్వితీయ పదస్సు ఆదివారము ముగిసింది. ఈ పదస్సులో పాల్గొనానికి వచ్చిన డా॥ గోపాలరెడ్డి వెళ్ళారు వెళ్ళిపోయారు.

కెన్యాలోని సోమాలీలు

జోమో కెన్యాటా హెచ్చరిక

నైరోబి, జన 9

కెన్యా ఆఫ్రికా జాతీయ యూనియన్ అధ్యక్షుడు జోమో కెన్యాటా నిన్న యిక్కడొక బహిరంగసభలో ప్రసంగిస్తూ తమదేశంమీద దురాక్రమణకు పూనుకొనే వారెవరైనా పరే సరిహద్దులు దాటిరాగానే పిప్పి చేసి పారేస్తామని హెచ్చరించాడు.

సోమాలీ జాతీయ అసెంబ్లీ యిటీవల శాసించిన ఒక తీర్మానముమీద వ్యాఖ్యానిస్తూ కెన్యాటాపై హెచ్చరిక చేశాడు. కెన్యా ఉత్తర సరిహద్దు జిల్లాలో ఉంటున్న సోమాలీలు విడిపోడానికి కెన్యా ప్రభుత్వం సహాయపడాలని ఆ తీర్మానంలోఉంది. కెన్యాలోని సోమాలీలు సోమాలియా వెళ్ళిపోదలిస్తే తమ పూర్తి ఆస్తి పాస్తుల్ని వెంటకట్టుకొని పోవాల్సిఉంటుందని కెన్యాటా అన్నాడు.

టెలిగ్రాఫ్ ఆఫీసుల సెలవు దినాలు

న్యూఢిల్

డంకన్ సాండిస్‌తో దెహ్లావీ చర్చలు

లండన్, జనవరి 9

సైనాతో పాకిస్థాన్ సరిహద్దుఒప్పందపు విషయాలు, ఇండియాకుపాశ్చాత్య సైనిక సహాయాన్ని గురించిన తమ ఆందోళన మున్నగు అంశాలపై పాకిస్థాన్ విదేశాంగ శాఖ కార్యదర్శి ఎస్. కె. దెహ్లావీ గతరాత్రి బ్రిటిష్ కామన్వెల్తు కార్యదర్శి డంకన్ సాండిస్‌తో చర్చలు జరిపాడు.

సైనా – పాకిస్థాన్ సంబంధాలను గురించి పాకిస్థాన్ దృక్పథాన్నిఐరోపా రాజ్యాలవారికి తెలియజెప్పడానికయి దెహ్లావీ ప్రస్తుతంపర్యటనలో ఉన్నాడు.

ఈ చర్చలలో సీటో, సెంటోకూటములనుండి పాకిస్థాన్ విడివడేవిషయం ఏమీ ప్రస్తావించ బడలేదని దెహ్లావీకి అదే శాలువ్వాయట.

శ్రీ గద్దె లింగయ్య మృతి

నెల్లూరులో గుండెపోటువల్ల

నెల్లూరు, జనవరి 9

సుప్రసిద్ధ స్వాతంత్ర్యయోధ, రచయిత ఆదర్శ గ్రంథ మండలి అనువుస్తక వర్గీకరణ పద్ధతి యజమాని అయిన శ్రీ గద్దె లింగయ్య నిన్నఉదయం నెల్లూరులో అకస్మాత్తుగాగుండెపోటువల్ల మరణించారు. వీరివయస్సు 51 సంవత్సరాలు.

శ్రీ గద్దె లింగయ్య 1930 లో సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళ్లారు. విప్లవ యుగం అను గ్రంథం వ్రాసినందుకు 1940లో శిక్ష అనుభవించారు. వీరు కొంత కాలం కమ్యూనిస్టుపార్టీలోకూడాపనిచేశారు. అనువాద సాహిత్యాన్ని సృష్టించి ప్రోత్సహించిన వ్యక్తి.

ఆకాశవాణి

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసైకిళ్లు)

జనవరి 11 శుక్రవారం

ఉ: 6-30 సుప్రభాత్ (విజయవాడ నుండి రిలే), 6-35 కార్యక్రమ వివరణ, 6-40 అం-వా, 6-45 భక్తి రంజని 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 నేటి విశేషం, 7-30 గాంధీ మార్గము (విజయవాడనుండి రిలే). 7-30 హిందూస్తానీ సంగీత కిరణ: రాగ్‌పూర్వి కల్యాణి 7-45 షేక్ దావూద్; తబ్లా కిషన్ 8-00 ఆ-వా, 8-15 పర్వతనేని వీరయ్య చౌదరి 9-00 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికులకార్యక్రమం, (విజయవాడ నుండి రిలే), 1-00 రేడియో కళాకారు 1-30 శంకర్ రావు: సితార్ 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ బి వలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ బి వలె, 2-30 ప్రసార సమాప్తి.

సా: 6-00స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-10 మరాఠీ లోకగీతాలు, 7-00 తె-వా, 7-15 గాంధీపథ్ (ఉర్దూ), 7-30ఉ వా, 7-45 కర్ణాటక సంగీతకచేరి (మద్రాస్ నుండి రిలే), 8-55 నేటి అంశం, 9-00 అం-వా, 9-15 ఢిల్లీనుండి రిలే, 9-30 హైదరాబాద్ బి వలె, 9-45 వాటిక (ఉర్దూ), 10-15 షేక్ దావూద్: తబ్లా 10-30 అం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

39.42 మీ (8355 కిలోసైకిళ్లు)

ఉ: 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసైకిళ్లు)

8-00 హైదరాబాద్ ఎ వలె, 9-05 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసైకిళ్లు)

మ: 12-30 హైదరాబాదు ఎ వలె, 2-00 వాతావరణ సూచన, 2-01 కె. రాజలక్ష్మి శాస్త్రీయ సంగీతము, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసైకిళ్లు)

సా: 6-00 హైదరాబాద్ ఎ వలె 6-20 గ్రామస్థుల కార్యక్రమము. 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 జయభేరి (మద్రాస్ నుండి రిలే), 8-00 హైదరాబాద్ ఎ వలె, 9-30 లోతి వాటిక రచన: బి. ఎల్. విద్యాసాగర్ 9-45 పర్వతనేని వీరయ్యచౌదరి 10-30 హైదరాబాద్ ఎ వలె, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసైకిళ్లు)

ఉ: 6-30 శుభోదయం, 6-35 ప్రసార తరంగిణి, 6-45 భక్తిరంజని, (హైదరాబాద్ నుండి రిలే), 7-00 తె-వా, 7-15 నేటి విశేషము, 7-20 గాంధీ మార్గము 7-30 పి. భువనేశ్వరరావు: వీణ 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 హైదరాబాద్ వలె, 9-00 వార్తల వ్యాఖ్యానం 9-05 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 గాత్ర సంగీతము 1-30 పి. భువనేశ్వరరావు: వీణ 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 3-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, అల్లుని అలుక 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సంగీత కచేరి (మద్రాస్ నుండి రిలే), 8-00 హైదరాబాద్ ఎ వలె, 9-30 లోతి వాటిక రచన: బి. ఎల్. విద్యాసాగర్ 9-45 పర్వతనేని వీరయ్యచౌదరి 10-30 హైదరాబాద్ ఎ వలె, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

9-00 అం-వా, 9-15 (ఢిల్లీనుండి రిలే), 9-30 వాటిక (హైదరాబాదు నుండి రిలే). 9-45 గాత్ర సంగీతం 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

రక్షణ నిధికై కమలాలక్ష్మణ్ నాట్య ప్రదర్శనలు

నిజామాబాద్, మహబూబ్ నగర్ గుంటూరులలో

హైదరాబాదు, జనవరి 9

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజా రక్షణ సంఘము (వైజ్ఞానిక కార్యక్రమాలు) ఆధ్వర్యాన్ని పురస్కరించుకొని ప్రసిద్ధ నర్తకి (భరతనాట్యం) కుమారి కమల జాతీయ రక్షణనిధి నహా యార్థము రాష్ట్రములో మూడు నాట్యప్రదర్శన లివ్వడానికి అంగీకరించినది.

అందచందాలతో పాటు కళాకౌశలములో నిదహస్తురాలయిన కుమారి కమల ఆంధ్రప్రదేశ్‌కు దీర్ఘకాలము తరువాత వస్తున్నది. బాల్యములోనే నాట్యకళలో ప్రావీణ్యం సంపాదించి కళారంగములో "బేబీ కమల"గా ఈమె ప్రసిద్ధిగాంచింది. కుమారి కమల ఇటీవలె యూరపులో పర్యటించి వచ్చినది. జనవరి 18వ తేదీన నిజామాబాదులో కుమారి కమల మొదటి నాట్యప్రదర్శన జరుగుతుంది. ఆ ప్రదర్శనకు ఆంధ్రప్రదేశ్ గవర్నర్, జనరల్ ఎస్. ఎం. శ్రీ నగేశ్ ప్రధాన అతిథిగా వుంటారు. జనవరి 19వతేదీన మహబూబ్ నగరములోనూ. జనవరి 22వతేదీన గుంటూరులోను ఆమె నాట్యప్రదర్శనలు జరుగుతాయి.

1962లో 320 ఫిల్ములకు ఆమోదం

న్యూఢిల్లీ, జనవరి 9

1962లో కంటే 1962వ సంవత్సరముతో యెక్కువ కథాత్మకఫిల్ములు తీశారు 1962లో భారత దేశములో ఇంగ్లీషులో తీసిన వాటుగు కథాత్మక ఫిల్ములతోసహా మొత్తము 320 కథాత్మక ఫిల్ములు తీయబడినాయి. యీ ఫిల్ములు ప్రజలలో ప్రదర్శించడానికి కేంద్ర ఫిల్ము సెన్సార్ బోర్డు వీటిని సర్టిఫై చేసింది. 1961లో 301 ఫీచర్ ఫిల్ములు మాత్రమే తీశారు. వీటిలో 109 ఫిల్ములు హిందీ, ఉర్దూ, రాజస్థానీ భాషలలో తీయబడినాయి. 1962లో తీసిన 320 ఫిల్ములలో 96 ఫిల్ములు హిందీ, ఉర్దూ, రాజస్థానీలలో తీసినవి. మిగతావి యితర భాషలలో తీసినవి. తెలుగులో 48 ఫిల్ములు తీశారు.

1962లో బొంబాయిలోని ఫిల్ము సెన్సార్ బోర్డు కార్యాలయం 125 భారతీయ ఫిల్ములను, 294 దిగుమతి చేసుకొన్న ఫిల్ములను సర్టిఫై చేసింది. కలకత్తాలోని కార్యాలయము 47 భారతీయ ఫిల్ములను, మద్రాసులోని కార్యాలయము 148 భారతీయ ఫిల్ములను సర్టిఫై చేశాయి.

ఆంధ్ర సారస్వత పరిషత్తు

పరీక్షా తేదీల ప్రకటన

హైదరాబాదు, జనవరి 10

ఆంధ్ర సారస్వత పరిషత్తు పరీక్షా కార్యదర్శి ఇట్లు ప్రకటించుచున్నారు: "పరిషత్తు ప్రాథమిక, ప్రవేశ, విశారద - పూర్వోత్తర భాగ పరీక్షలు 1963 ఫిబ్రవరి 2, 3, 4, శని, ఆది, సోమవారములలో అన్ని పరీక్షా కేంద్రములలో జరుగగలవు.

అనుమతి పత్రములు యీ నెల మూడవ వారములో ఆయా పరీక్షా కేంద్ర వ్యవస్థాపకులకు పంపబడును. నేరుగా శుల్కము చెల్లించిన విశారద పరీక్షార్థుల అనుమతి పత్రములు వారి విలాసమునకు పంపబడును."

అమెరికానుండి జనరల్ క్లే బృందం రానున్నదట

న్యూఢిల్లీ, జనవరి 9

భారతదేశానికి అమెరికా ఆర్థిక సైనిక సహాయతా కార్యక్రమాలను గురించి సమీక్ష చేయడానికయి ప్రెసిడెంట్ కెనెడీ నియమించిన జనరల్ క్లే ఆధ్వర్యాన ఒక బృందము త్వరలో భారతదేశానికి రానున్నదని తెలుస్తున్నది.

ఇనక పాలెంలో అగ్నిప్రమాదం

దాదాపు 50 వేల ఆస్తి నష్టం

హైదరాబాదు, జన 9

శ్రీకాకుళంజిల్లాసోంపేట అసెంబ్లీ నియోజకవర్గంలోని ఇనకలపాలెంఅను దెస్తపాలెం ఒక అగ్ని ప్రమాదములో కాలిపోయింది. దాదాపు 50 వేల విలువగల ఆస్తినష్టమైనట్లు తెలుస్తున్నది.

ప్రతి వేడాది వేసవి కాలమయినా శీతకాలమయినా సరే శ్రీకాకుళం జిల్లాలో అగ్ని ప్రమాదాలు సాధారణమయి పోతున్నవనీ యిది గమనించి ప్రభుత్వం సాయపడాలనీ శ్రీ గౌతు లచ్చన్న ఒక విజ్ఞప్తి చేశారు.

చైనాపై బ్రిబ్యూన్ ప్రకటించిన వ్యంగ్యచిత్రం

న్యూఢిల్లీ, జన 9

లండన్‌లోనున్న బ్రిబ్యూన్ వారపత్రిక చైనా మహాజనులకు గొప్ప అపచారం చేసింది. వారిప్రధానమంత్రి శ్రీ చౌఎన్‌లై అంతవాడిని అనమాన పరిచేసింది. అంతకంటే ఘోరాతి ఘోరము- ఈ పనికి దొంగసంతకముతో ఉత్తరము ఒకటి కూడా సృష్టి చేసింది. అగ్గి పెకింగు చెప్పే కథ. బ్రిటిష్ విదేశాంగ కార్యాలయానికి పంపిన అతేపణలో పెంగ్ పెద్దలు బ్రిబ్యూను వ్యాసము గురించి చేసిన వ్యాఖ్యానము అది.

లాంఛనముగా చైనా దౌత్యవ్యవహారప్రతినిధి బ్రిటిష్ విదేశాంగ కార్యాలయాధికారి దర్శనము చేశాడు. చేతిలో పెకింగుపెద్దలు కోరిన ఒక వివరణకూడా పట్టుకెళ్ళాడు. బ్రిబ్యూన్ పత్రికచేసినఅపరాధానికాగు పెంటనే ఈ వివరణ కథ -ఖండన గాథ- ప్రకటించాలని కోరాడు. అంతవరకూ ఈ వృత్తాంతమంతా వివరించుకుంటూ వచ్చి వార్తాసంస్థ ఆపైన ఏమయిందో మాత్రం చెప్పలేదు. ఆ బ్రిటిష్ విదేశాంగ కార్యాలయాధికారి ఈ ధోరణి చూసి ఏమనుకున్నది - చైనా ప్రతినిధి అమాటలంటూంటే ఆయన ముఖ కవళికలు ఎలా ఉన్నవి- ఈ వార్తాసంస్థ అధిపతిని కలిశాడు. ఆ పెకింగు ప్రతినిధి ధోరణికి ఆయన లోలోపలే నవ్వుకున్నాడో ఏమో కూడా తెలియదు. బ్రిటిష్ ప్రజాభిప్రాయ పద్ధతులేమిటో, సంప్రదాయాలేమిటో కొంత పెకింగు ప్రతినిధికి తెలియజెప్పాడనే వార్తా సంస్థ భోగట్టా.

పరిశుద్ధత కోరగానే కోరిన ప్రకటన పదయినా ఏ పత్రికయినా అచ్చేసి తీరాలనే ఆ పెకింగుప్రతినిధి అనుకోవడంలో ఆశ్చర్యములేదు. ఎందుకంటే చైనా కమ్యూనిస్టు ప్రభుత్వం పరిపాలనలో పత్రికలకున్న స్వాతంత్ర్యము ఆ పాటిదే. కాని బ్రిటన్‌లో పత్రికలు అలాకాదు. ఒకరి చెప్పుచేతలలో నడిచే పద్ధతి వాటికిలేదు. ప్రభుత్వం చెప్పడమంటూనే ఉండదు. చెప్పినా పత్రికలు "జోహుకుము"ని వినేపెయ్యవు. అందువలన విదేశాంగశాఖ యీ వివరణ వెంటనే ప్రకటించుమని ఒక పత్రికను బలవంతపెట్టడము అసాధ్యం బ్రిటన్ దేశం లో. పత్రికలలో స్వాతంత్ర్యపైన పరిశుద్ధతఉండదు. ఫలానాకథనముగా ఫలానా వ్యాసమును ప్రకటించుమని పరిశుద్ధత బలవంతం చెయ్యలేదు బ్రిటనులో. అనగతేస్పష్టపరిచారు బ్రిటిష్ విదేశాంగకార్యాలయాధికారి పెకింగ్ దౌత్యవ్యవహార ప్రతినిధికి. అంతకుమించి- పత్రికాస్వామిక దేశాలలో పత్రికల సంగతి చైనాలోలాగ కాదు- మీదేశములోలాగ మాదేశములో పత్రికల నోళ్ళు నొక్కెయ్యడం, ప్రభుత్వకిష్టానుసారమే పత్రికల చేత కక్కిస్తూఉండడము లేదు- అని బ్రిటిష్ విదేశాంగ కార్యాలయాధికారి యింకా బాగా నచ్చచెప్పలేదూ అంటే కారణం — దౌత్య వ్యవహార మర్యాదలకు అది భంగకరమనే ఉద్దేశముతోనే అయి ఉంటుంది, ఈ సంఘటనవలన చైనా పరిశుద్ధుల తత్వముకో యింకొక ముఖ్యాంశము మనకుతోచవచ్చుంది. వారికి నవ్వడము రేతశాను. రావణాసురుడూ మొదలయిన రాక్షస ప్రముఖులలాగ ఎప్పుడూ హుంకరించడం- బూకరించడం- గుడ్లగూబ మొఖాలు పెట్టడంవప్పితే- వరదాగా ఫలితి చేయడంగాని, హాస్యముగా నవ్వుకోడముగాని ఎరగరు పెకింగ్ పెద్దలు. బొనుమరి- లోపల అంతరాత్మ చీకటిగానూ, బరువుగానూ ఉన్నప్పుడు హాయిగా నవ్వెలా వస్తుంది? కల్మషం లోపల కరుడుకట్టుకు పోయినప్పుడు కళ్ళలోనూ అదే ఎర్రజీర కనిపిస్తూ ఉంటుంది. నవ్వురావేరాదు. అటువంటి తమ పొరపాట్లను చూసి తామే నవ్వుకోగలగడం అనలుసాధ్యము కాదు పెకింగ్ పెద్దలకు.

బ్రిబ్యూన్ వారపత్రికలో అభ్యాసం వ్రాసినవాయన వ్యంగ్యముగా యేదో అపహాస్యం చేయాలనే పూనుకున్నట్లు స్పష్టముగా తెలుస్తుంది ఆ వ్యాసము చదివితే. వెనకటి "రేండర్" అనే గ్రంథకర్త ఇలాగే హానిబార్, డాంటే మొదలయిన హేమా హేమీలను గురించి సంభాషణల రూపంలో కొన్ని వూహాచిత్రాలు రచించారు. అందులో వాయకులైన హానిబార్ గాని, డాంటే గాని, యితర మహామహులు గాని చచ్చిపోయినవాళ్ళు హఠాత్తుగా లేచి వచ్చి—"యిదేమిటి, మమల్నిగురించి ఇలాంటి అభూత కల్పనలు రేశావేమిటి" అని గ్రంథకర్త "రేండర్"ని దుయ్యబట్టుకుంటే యెంత సంబుగా ఉంటుంది? అవన్నీ వూహాచిత్రాలన్న సంగతి అర్థం రేసుకోక "మా పేరెట్టి ఫోర్జరీలు చేశావా? అంటే ఎంత సందర్భంగా ఉంటుంది. ఇంచుమించు అదే మాదిరిగాఉంది పెకింగ్ పెద్దలు యీ బ్రిబ్యూన్ వ్యాసము చూసి నిప్పులు తొక్కిన కోతులలాగ గంతులెయ్యసాగడం. ఆ వ్యాసకర్త ఉద్దేశము వ్యంగ్యముగా కొంత హాస్యం చేయడమే కాని "గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తడుము కున్నట్లు" ఆ హాస్యం పెకింగు పెద్దలకు ఎక్కువ మయిది. చైనా ప్రధాని చౌఎన్‌లై ప్రపంచ దేశాలలోఉన్న ఇతరకమ్యూనిస్టు సోదరులకు ఒకలేఖ్రాసినట్టుగా రచనసాగించాడా వ్యాసకర్త. "శాంతి కాముకులకు మరణమే శరణ్యం" అని దానికి ఘాటయిన శీర్షిక పెట్టాడు. 1963 వ సంవత్సరములో ప్రపంచ ప్రజల విమోచనానికి పాటుబడుమని చౌఎన్‌లై ఉద్బోధించినట్లు ఊహించాడాయన.

కెరెయన్‌ను బ్రిటిష్‌వారి హస్తగతము చేయడానికి విడిపించండి. ప్రతిఘటనానికి కావలసిన సాధనము" అని చైనావారు విజృంభిస్తున్నట్లే జర్మనులకుకూడా సాధించి పెట్టండి "అణు మారణహోమం అంటే భయమా? అయితే, మీరు మార్క్సిజమ్, లెనినిజమ్ మూలసిద్ధాంతాలకు ద్రోహులన్న మాటే. కృశ్చేవ్‌లాగ, తాకేజ్‌లాగ, హ్యూనాట్‌లాగ, అనియా ధోరణిలో చౌఎన్‌లై ప్రపంచ కమ్యూనిస్టు సోదరులకు ఉద్బోధ చేసినట్టు రచన సాగించాడా వ్యాసకర్త. యింకా ఆ వ్యాసములో అమెరికా-బ్రిటన్ దేశాల సామ్రాజ్య వాదులకైనా వాళ్ళలాగ వున్న వారని- మళ్ళీ శ్రీ కృశ్చేవ్ మీద- శ్రీ టిటో మీద- శ్రీ నెహ్రూమీద- వీలూపనిందలూ, శిట్లు దుమ్మెత్తి పోసినట్టు కూడా వివరించాడా రచయిత. ఆ ధోరణిలో సాగినది బ్రిబ్యూన్ వారపత్రికలో ప్రకటించిన ఆ వ్యాసం. ఈ విధముగా చౌఎన్‌లైని గురించిన వూహాచిత్రము చూసి పెకింగ్ పెద్దలు వుడుక్కోకుండా యెలా ఉండగలరు? అందులో అంతర్వాహినిగా వున్న నిజం వారి వుడుకుమోతుతనానికి కారణమయింది. ఉన్నమాటంటే ఎవరికయినా వులుకెక్కువేగదా? ఊహాచిత్రము అనుకున్నది చైనాలో యీవాడు వున్న పరిస్థితులకు చాలా దగ్గరపడడం కుట్టించినది. పెకింగ్ పెద్దల ముఖాలకి ముందుఅద్దంపెట్టి చూపించినట్టయింది వారి కాలి గాయాలపైన గడ్డు నత్తొక్కినట్టయింది. దానితో పెకింగ్ పెద్దలకు చాలా బాధేసింది. ఆ బాధ చూసి ఎవరయినా "అయ్యోపాపం" అంటారేమోనని వారి ఆశ- వారి సామ్రాజ్యకాంక్షకూ వేదనకూ సానుభూతి మాపిస్తారేమోనని పెకింగ్ పెద్దల ఆశాంక.

జర్మనీలో భారత సేవ

స్టట్‌గార్టు, జన 9

భారతదేశం విదేశీ మారకం విషయములో ఇబ్బంది పడడంవల్ల పొధ్యమైనంతవరకు పొయవడడానికి స్టట్‌గార్టులోని భారతీయ విద్యార్థులు పూనిక వహించి పనిచేస్తున్నారు. ఈ నగరములో సుమారు నూటపదిమంది భారతీయ విద్యార్థులు భిన్నవృత్తిశిక్షణను పొందుతూ తీరిక వేళలలోపని చేసి సంపాదించిన ద్రవ్యాన్ని బాన్‌లోని ఇండియా దౌత్య కార్యాలయానికి అందచేస్తున్నారు. ఒక్కొక్కరు వెంకి దాదాపు ఏడెనిమిదంటలు పనిచేసినూరు, మాటఇకపైనే డబ్ మార్కులు సర్దించి భారత దేశంలో జరుగుచున్న అభివృద్ధి కృషిలో పాల్గొంటున్నారు. ఇప్పటికి మూడువేల డబ్ మార్కులు ఇలా కూడబెట్టేరు. సంవత్సరము ముగిసేలోపల ఇరవై వేల డబ్ మార్కులు రావచ్చునని ఆశ వెలిబుచ్చేరు. జర్మన్‌లోని ఆచారపురుషులవద్దనుండి విరాళాలు కూడ చేకరించడానికి శ్రీ సతీష్ గడేకర్ "భారత్ సేవ" అనే ఉద్యమాన్ని లేవదీసేరు. మిగతా పశ్చిమ జర్మనీ నగరాల్లో కూడ ఇట్టి కార్యాచరణవర్యలు తీసుకుంటారట. (యు.పి.యస్.)

దక్షిణ రొడీషియా సెలవు దినాలలో సమావేశాలపై నిషేధం

సాలిస్బరీ, జనవరి 9

శాలివి అంతటా ఆదివారాలందు, సెలవుదినాల్లోనూ శాశ్వతముగా సమావేశాల్ని నిషేధించాల్సి వస్తున్నట్లు దక్షిణ రొడీషియా ప్రభుత్వం గతరాత్రి ప్రకటించినది.

ప్రస్తుతము యీ సమావేశాల నిషేధ ఉత్తర్వు అమల్లో నే ఉండి ఏప్రిల్ 7 వరకూ పొడిగించ బడినది.

ప్రపంచ దేశాలలోఉన్న ఇతరకమ్యూనిస్టు సోదరులకు ఒకలేఖ్రాసినట్టుగా రచనసాగించాడా వ్యాసకర్త. "శాంతి కాముకులకు మరణమే శరణ్యం" అని దానికి ఘాటయిన శీర్షిక పెట్టాడు. 1963 వ సంవత్సరములో ప్రపంచ ప్రజల విమోచనానికి పాటుబడుమని చౌఎన్‌లై ఉద్బోధించినట్లు ఊహించాడాయన.

కెరెయన్‌ను బ్రిటిష్‌వారి హస్తగతము చేయడానికి విడిపించండి. ప్రతిఘటనానికి కావలసిన సాధనము" అని చైనావారు విజృంభిస్తున్నట్లే జర్మనులకుకూడా సాధించి పెట్టండి "అణు మారణహోమం అంటే భయమా? అయితే, మీరు మార్క్సిజమ్, లెనినిజమ్ మూలసిద్ధాంతాలకు ద్రోహులన్న మాటే. కృశ్చేవ్‌లాగ, తాకేజ్‌లాగ, హ్యూనాట్‌లాగ, అనియా ధోరణిలో చౌఎన్‌లై ప్రపంచ కమ్యూనిస్టు సోదరులకు ఉద్బోధ చేసినట్టు రచన సాగించాడా వ్యాసకర్త. యింకా ఆ వ్యాసములో అమెరికా-బ్రిటన్ దేశాల సామ్రాజ్య వాదులకైనా వాళ్ళలాగ వున్న వారని- మళ్ళీ శ్రీ కృశ్చేవ్ మీద- శ్రీ టిటో మీద- శ్రీ నెహ్రూమీద- వీలూపనిందలూ, శిట్లు దుమ్మెత్తి పోసినట్టు కూడా వివరించాడా రచయిత. ఆ ధోరణిలో సాగినది బ్రిబ్యూన్ వారపత్రికలో ప్రకటించిన ఆ వ్యాసం. ఈ విధముగా చౌఎన్‌లైని గురించిన వూహాచిత్రము చూసి పెకింగ్ పెద్దలు వుడుక్కోకుండా యెలా ఉండగలరు? అందులో అంతర్వాహినిగా వున్న నిజం వారి వుడుకుమోతుతనానికి కారణమయింది. ఉన్నమాటంటే ఎవరికయినా వులుకెక్కువేగదా? ఊహాచిత్రము అనుకున్నది చైనాలో యీవాడు వున్న పరిస్థితులకు చాలా దగ్గరపడడం కుట్టించినది. పెకింగ్ పెద్దల ముఖాలకి ముందుఅద్దంపెట్టి చూపించినట్టయింది వారి కాలి గాయాలపైన గడ్డు నత్తొక్కినట్టయింది. దానితో పెకింగ్ పెద్దలకు చాలా బాధేసింది. ఆ బాధ చూసి ఎవరయినా "అయ్యోపాపం" అంటారేమోనని వారి ఆశ- వారి సామ్రాజ్యకాంక్షకూ వేదనకూ సానుభూతి మాపిస్తారేమోనని పెకింగ్ పెద్దల ఆశాంక.

జాతీయ రక్షణ నిధికి

రాష్ట్రపతి అవార్డు చిత్ర వారోత్సవము

నమ్మినబంటు ... 11-1-63 శుక్రవారం
జయభేరి ... 12-1-63 శనివారం
తోడికోడళ్ళు ... 13-1-63 ఆదివారం
తెనాలిరామకృష్ణ ... 14-1-63 సోమవారం
భార్యాభర్తలు ... 15-1-63 మంగళవారం
మహాకవికాళిదాసు... 16-1-63 బుధవారం
మాంగల్య బలం ... 17-1-63 గురువారం

రోజునకు ఒక్కొక్క చిత్రము చొప్పున ప్రదర్శనం ఏర్పాటు.

జాతీయ రక్షణ నిధికి సంపూర్ణ సహకారములను ఇవ్వండి.

దిల్ షాద్ టాకీస్

హైదరాబాద్.

ప్రతిరోజు 3 ఆటలు: 2.00, 7-30, 10-30.

— నవయుగ.

ప్రేక్షకుల కోర్కెపై తిరిగి నేటినుండి 4 రోజులు మాత్రమే ప్రదర్శించబడును.

బసంత్ టాకీస్ - హైదరాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 7-30, 10-30

పద్మరాజావారి: 'ఆజాద్'

తా: దిలీప్‌కుమార్, మీనాకుమారి, ప్రాణ్, ఓంప్రకాశ్ రాయి, సుబ్బులక్ష్మిచే నృత్యములు.

3 వ సంయుక్త వారం!

విజయగోపాల్ ప్రొడక్షన్స్:

చిట్టితమ్ముడు

దర్శకత్వం: తిలక్. సంగీతం: పెండ్యాల.

తా: కాంతారావు, రాజశ్రీ, రమణారెడ్డి, రాజసులోచన, సూర్యకాంతం. గెస్టు తారలు: జగ్గయ్య, దేవిక.

దిల్‌షాద్-హైదరాబాద్ మనోహర్-సికింద్రాబాద్

ఆటలు: 7-30, 10-30.

3 వ వారం! మార్కండేయ-వరంగల్

—పూర్ణా పిక్చర్స్ విడుదల.

8 వ సంయుక్త వారం!

మహబూబ్ ప్రొడక్షన్స్ (ప్రయివేట్) లిమిటెడ్ సమర్పించు:

సన్ ఆఫ్ ఇండియా

టెక్నికలర్ ఫింటు - గేవాకలర్ అండ్ స్కోప్ చిత్రం

ప్యాలెస్-హైదరాబాద్ అజంతా-సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-15, 7-30, 10-30.

2 వ వారం: లిబర్టీ- బాంబేడ్.

—కపూర్‌చంద్ అండ్ బ్రదర్స్ రిలీజ్.

18 వ సంయుక్త వారం

రాజలక్ష్మి ప్రొడక్షన్స్:

రక్త సంబంధం

(తెలుగు)

దర్శకుడు: వి. మధుసూదనరావు

సంగీతం: ఘంటసాల

రాహత్-ముషీరాబాద్

ఆటలు: 7-30, 10-30.

సెలెక్టు- బోలారం

ఆటలు: 2-00, 7-30, 10-30.

—కుస్టీండియా రిలీజ్.

నేడు

సా॥ 2-0 గం॥

మ్యాట్నీ ఆటల:

వినోదా వారి:

దేవదాసు

(తెలుగు)

తా: నాగేశ్వరరావు, సావిత్రి, లలిత, ఆర్. నాగేశ్వరరావు.

కమల్ టాకీస్

చాదర్‌ఘాట్.

నేటి రాత్రి నేటి రాత్రి

అనేకమైన అద్భుత ఘట్టములు ప్రపంచానందమైన పాటలతో ప్రేక్షకుల మైమరపించు చిత్రమని ప్రతివారు పొగడుచున్నారు.

జయంతి పిక్చర్స్ వారి:

శ్రీ కృష్ణార్జున యుద్ధము

నిర్మాత, దర్శకుడు: కె. వి. రెడ్డి B. Sc. (Hons)

తా. ఎన్. టి. రామారావు, ఎ. నాగేశ్వరరావు, బి పరోజాదేవి, సుమతి, వి. నాగయ్య, ఎస్. వరలక్ష్మి, శ్రీరంజని, ఛాయాదేవి, మిక్కిలినేని, శాంతారావు, చదలవాడ, కటుంబరావు.

ప్రభాత్-హైదరాబాద్ ప్యారడైజ్-సికింద్రాబాద్

రోజుకు నాల్గు ఆటలు:

10-30, 2-00, 7-30, 10-45 గం॥

ఆశాభంగము కలుగకుండా మీ సీట్లు అడ్వాన్సుగా బుక్ చేసుకోండి

మరియు రామా వరంగల్ హనుమాన్ రాయ్‌చూర్ మోహన్ నిజామాబాద్ సుందర్ ఖమ్మం

—విజయ విడుదల.



అంధ్రప్రదేశ్ పశు సంవర్ధక శాఖ, హైదరాబాద్

టెండర్ నోటీస్

ఈ దిగువ ఉదహరించినవి 1963-64 సం॥కు సప్లయి చేయుటకు నిర్ణీత ఫారములలో టెండర్లు, సూపరింటెండెంటు, వెటర్నరీ బయలాజికల్ అండ్ రిసెర్చి ఇన్‌స్టిట్యూటు, మల్లేపల్లి, హైదరాబాద్-23 వారికి దొరకడుచున్నవి. టెండరు ఆమోదించిన తేదీ నుంచి 1964-65 సం॥ టెండర్లు ఆమోదించే వరకు ఈ దిగువ ఉదహరించినవి సప్లయి చేయవలెను.

1. టెండరు ఫారములు ఆఫీసు పనిచేయు వేళలలో రు. 2-04 న. పై. చెల్లించి పొందవచ్చును.
2. టెండరు 25-1-1963 తేది మధ్యాహ్నం 2 గం॥ లోగా చేరవలెను. కాషన్ మని రు. 100-00 ప్రతి టెండరుతో చెల్లించవలెను.

వరుస నెం.	వివరములు
1.	బట్టె దూడలు.
2.	గొర్రెలు.
3.	మేకలు.
4.	పశుమాంసము.
5.	శాలెయములు.
6.	గుండెకాయలు.
7.	లూసరిన్.
8.	ఊగ.
9.	కట్టెలు (పర్వి కట్టెలు)

"అలిండ్" కేబుల్స్‌ద్వారా విద్యుత్ ప్రసరించ నివ్వండి!

మీ గృహములకు లేక కర్మాగారములకు అవసరమయ్యే యెడల "అలిండ్" కేబుల్స్ ఉపయోగించే యెడల వాటి బాధ్యతల నమ్మకము మీకే తెలియును.

"అలిండ్" ఇన్సులేటెడ్ కేబుల్స్

అల్యూమినియం ఇండస్ట్రీస్ లిమిటెడ్, కందార (కేరళ స్టేట్)చే తయారుచేయబడినవి.

బి. ఎస్. స్పెసిఫికేషనుల ప్రకారం ఇండియాలో తయారు చేయబడుచున్న అల్యూమినియం కేబుల్స్‌లో ప్రసిద్ధులు.

ఎలక్ట్రిసిటీ బోర్డులు, పి. డబ్ల్యు. డి.లు, ప్రయివేట్ ఎలక్ట్రిసిటీ మరియు పారిశ్రామిక సంస్థ నిర్వహణలు, ఇన్స్పెక్టరేట్ ఆఫ్ కాన్సెర్వేషన్ ఆఫ్ ఇండియా (ఫైర్ సెక్షనల్ కమిటీ) మరియు డి. జి. ఎస్. అండ్ డి. లచే ఆమోదించబడినవి.

"అలిండ్ కేబుల్స్" ఉపయోగించి మీ వైరింగ్ సమస్యల పరిష్కరించుకోండి

విచారణలకు ఆంధ్రప్రదేశ్‌లోని సోల్ అమ్మకపు ఏజంట్లకు వ్రాయండి:

ఓరియంటల్ ఏజన్సీస్

158 రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాదు (ఆం-ప్ర)

ఫోన్: 72799.

అన్ని జిల్లాలలోను పట్టణములలోను సబ్ డీలర్లు కావలెను.

(SABA)

సంక్రాంతి ఆకర్షణ:

14-1-63 సోమవారం సా॥ 2-00 గం॥

గొప్ప విడుదల

ఎమ్. ఏ. వి. పిక్చర్స్:

* ఎదురీత *

(తెలుగు)

దర్శకత్వం: బి. ఎస్. నారాయణ్ — సంగీతం: కె. వి. మహాదేవన్

తా: శాంతారావు, రేలంగి, రమణారెడ్డి, పద్మనాభం, కృష్ణకుమారి, గిరిజ, శారద, హేమలత.

బసంత్ హైదరాబాద్ — **అలంకార్** సికింద్రాబాద్

ఆటలు: 2-0, 7-30 మరియు 10-30.

మెసర్స్ కళ్వ సూర్యనారాయణ కమీషన్ ఏజంటు ఉస్మాన్ గంజ్

ఫోన్ నెం 4412

హైదరాబాద్, జనవరి 9

(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంకె 100 కిలోలో గ్రాములు)	
పాలకుర్లు బియ్యం	46-50 56-50
గుజ్జలు	48-00 58 00
నెం. 19 వెంబర్లు	49-00 55-00
దొడ్డుబియ్యం	44-50 49-00
జపంగి	44-00 49-00
వానకరాంలు	47-00 54-00
అంగారుతీగెలు	68-00 65-00
గాజులెబియ్యం	41-00 44-00
24 నెంబర్లు	68-00 66-00
ఎస్. టి. టి. బియ్యం	68-00 65-38
పాంబర్లు	50-00 56-00
వరంగల్ పాంబర్లు	62-00 74-00
కుసుమబియ్యం	57-00 58-00
పచ్చజొన్నలు	84-00 95-75
తెల్లజొన్నలు	80-00 89 00
తెల్లజొన్నలు	54-00 60-00
వసుపు	165-00 171-00
కందులు పెద్దవి	48-50 49-25
కందులు చిన్నవి	39-50 42-00
మినుములు	60-00 64-50
పెసగలు	48-00 50-00
పెసలు	45-00 46-50
ఉలవలు	28-50 30-00
శెట్లం	48-00 53-50
మిరపకాయలు	200-00 298-00
చింతపండు	80-00 118-00
వుల్లిగడ్డ	30-00 42-00
యెల్లిగడ్డ	105-00 124-00
తెల్లనువ్వులు	98-00 115-00
ఆముదాలు	58-00 60-00
ధనియాలు	40-00 52-00
కుసుములు	60-00 68-00
ఇలాతిపల్కు పెద్దది	86-00 88-50
ఇలాతిపల్కు చిన్నది	64-00 67-00
జన్నిగోధుమలు	65-00 72-00
శర్బతి గోధుమలు	48-00 60-00
పత్తిగింజలు	86-00 88-00
కందిపప్పు పెద్దది	70-00 72-00
కందిపప్పుచిన్నది	64-00 66-00
పెసగపప్పు	51-00 60-00
మినుపపప్పు	84-00 90-00
పెసరపప్పు	64-00 67-00
పల్కునూనె 10కిలోలు	15-81 15-87
కల్నిపిండి	25-00 25-25

పొరుగు దేశాలతో చైనా చిత్రవిచిత్ర సంబంధాలు

వాయిదాల వారీగా దాడి జరపడమే లక్ష్యం

ఇటీవల చైనా-బ్రెజిలు సాంస్కృతిక సంఘము ప్రతినిధివర్గం పెకింగులో పర్యటించింది. ప్రభుత్వ స్వాగత సభలో చైనా ప్రధాని చైనా-బ్రెజిలు దేశాల శాశ్వత మైత్రి వంపొందాలని ఆకాంక్షించారు.

అదే సమయంలో, బ్రెజిల్ సార్ వారోరో బ్రెజిలు పోలీసులు చైనా-బ్రెజిలు సాంస్కృతిక సంఘం ప్రధాన కార్యాలయాన్ని సోదాచేసి, పెకింగు నుంచి వెలువడిన విద్రోహక సాహిత్యాన్ని స్వాధీనపరుచుకున్నారు. వాటిలో "ప్రేలుడు పదార్థాల తీరు తెన్నులు" అనే పేరుగల పుస్తకం కూడా వుంది.

చైనా ఆర్థిక పరాయణంతో పనిచేస్తున్న అట్టి సంఘాల కార్యకలాపాలను మెక్సికో, అర్జెంటైనాలలో కూడా అధికారులు అడ్డుపు చేయవలసి వచ్చింది. మెక్సికో నిరుడు పెకింగు ఆపెరాక్లబ్బు పర్యటనను అనుమతించలేదు. అందుకు కారణము "సాంస్కృతిక ప్రదర్శనలలో వారు ప్రచారాన్ని కూడా కొనసాగించడమే".

పొరుగు దేశాలతో చైనా సంబంధాలు

పొరుగు దేశాలతో, చైనా సంబంధాలతీరు యిలావుంది. సౌహార్ద ప్రకటనలూ, ఆ మునుగులో ఆయా దేశాల అంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలుగజేసుకోవడం, వివిధ పరిమాణాలలో దురాక్రమణకు పూనుకోవడం.

బర్మా వంగతే చూడండి. బర్మాతో తనకు స్నేహ సంబంధాలున్నాయని కమ్యూనిస్టు చైనా చెబుతోంది. చైనాలో కమ్యూనిస్టు పాలన ఏర్పడగానే, యునాన్ వర్గ చైనా-బర్మా సరిహద్దులో చైనా సైన్యాన్ని భారీ యెత్తున సమీకరించింది. బర్మాలో విస్తృత ప్రాంతాలను తన భూభాగంగా చూపుతూ, చైనా అంతకు ముందు మూడు సందర్భాలలో 1950, 1958, 1955 లలో పటాలు వర్తమరించింది. 1955 లో చైనా "సరిహద్దు గస్తీ దళాలు" బర్మాకు చెందిన సుమారు వెయ్యి మైళ్ళ ప్రాంతాన్ని స్వాధీనపరుచుకున్నాయి. (భారత దేశంపై యిటీవల చైనా జరిపిన దాడికి దీనికిగల సామ్యాంగమనార్హం)

చైనీయులు తుదకు నాలుగేళ్ళ అనంతరము దురాక్రమణ జేసిన భూభాగాన్ని వదిలిపెట్టారు. మెక్ మోహన్ రేఖ ప్రాతిపదికపై 1960 జనవరిలో చైనా-బర్మా సరిహద్దు ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. (ఈ మెక్ మోహన్ రేఖే భారత-చైనాల మధ్య భూభాగ సరిహద్దు, ఆ రేఖ భారత దేశము విషయములో చట్టవిరుద్ధమైన రేఖ అయింది. బ్రిటిషు సామ్రాజ్యవాదులు రుద్దిన సరిహద్దు అని దానిని పెకింగు అధికారులు వర్ణించారు).

1958 లో జరిగిన ఎన్నికల్లో చైనా ప్రభుత్వము బర్మా అంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలుగజేసుకుంటోందని బర్మా ప్రభుత్వము ప్రకటించింది. బర్మాలోని అల్ప సంఖ్యాక వర్గాలనూ, ముఖ్యముగా, కొచిన్ లను వశపరుచుకోవాలని చైనా ప్రభుత్వం ఆ ఎన్నికల సందర్భముగా ప్రయత్నించిందట.

జపాన్ ఎన్నికలలో జోక్యం

జపానులో తన సందేహాస్పదమైన కార్యకలాపాలకూ చైనా కాండుంగ్ సూత్రాలను ముసుగుగా ఉపయోగించుకుంది.

1958 లో జపాను ఎన్నికలలో జపానులోని కార్మిక సంఘాలు మొదలైన వర్గ సంఘాలకు ఆర్థిక సహాయాన్నీ, సైద్ధాంతిక మద్దతును అందజేసిందని ఒక ఆరోపణ. జపానులో చైనా లక్ష్యాల సాధనకు పెద్ద అడ్డుగావున్న జపాను ప్రధాన మంత్రి కిషీని, పదవి చ్యుతుని చేయాలని చైనా తీవ్రముగా ప్రయత్నించింది. "యుద్ధ నేరస్థుడు కిషీ" "అభివృద్ధి నిరోధక విధానా"లపై పెకింగు యింతమింత వ్రతిరోజూ దూషణలతో దాడి సాగించింది. తమ ఎన్నికలలో ఓటర్ల మనసు మార్చడానికి యిది చైనా చేస్తున్న కాపోటమైన ప్రయత్నమని జపాను ప్రకటించింది.

ఇండోనీసియా నిరసన

ఇండోనీసియా అంతరంగిక వ్యవహారాలలో, ముఖ్యముగా, ఇండోనీసియాలో నివసిస్తున్న చైనీయుల విషయములో చైనా ప్రదర్శిస్తున్న "అసాధారణ"మైనవక్రత 1950-54ల మధ్య ఇండోనీసియా అధికారులు చైనాకు తమ దిగవన తెలియజేశారు.

మైత్రిని గురించి చైనా ధర్మపన్నాలు పలుకుతున్నా, ఇండోనీసియా ప్రభుత్వము కడుజాగ్రత్తగా వ్యవహరించింది. 12 కాన్సులు కార్యాలయాలను వెలకొల్పాలన్న ఎర చైనా పథకాలకు అభ్యంతరము తెలిపింది. తుదకు చైనా కాన్సులు కార్యాలయాల సంఖ్య మూడింటికి తగ్గించబడింది.

పెకింగు "సౌహార్ద ప్రతినిధివర్గాల" రాక కొన్ని సంవత్సరాలుగా సింహళ ప్రభుత్వం అభ్యంతరం తెలుపుతూనే వుంది.

చైనా-పాకిస్తానుల విచిత్రమైత్రి

పాకిస్తానుపట్ల చైనా కు యిటీవల ఎంతో ప్రేమాభిమానాలు ఏర్పడ్డాయి కాని గత చరిత్రను పరిశీలిస్తే, పాకిస్తానును యెర్రచైనా వదిలిపెట్టినట్లులేదు చైనా సైన్యాలు ఉత్తరాన పాకిస్తాను సరిహద్దులను అతిక్రమించినట్లు 1958 ఏప్రిల్ 2 వ తేదీన కరాచీలో పాకిస్తాను పార్లమెంటులో అప్పటి పాకిస్తాను విదేశాంగ మంత్రి శ్రీ అబ్దుల్లా ఖాన్ ప్రకటించారు. అంతకుముందు అనేక సాంస్కృతిక, సౌహార్ద ప్రతినిధి వర్గాలు పాకిస్తానును సందర్శించాయి.

పాకిస్తాను ఆక్రమ స్వాధీనములో వున్న కాశ్మీర్ లో దాదాపు 15 వేల చదరపు కిలో మీటర్ల భూభాగాన్ని చైనా ప్రాంతంగా చూపిస్తూ 1959లో చైనా ఒక వైపరీత్య పటాన్ని వెలువరించింది.

భారత - పాకిస్తాను దేశాల మధ్య సంబంధాలు సరిగా లేకపోయి నా, పాకిస్తానులో పెకింగు సయ్యాటలు పూర్తిగా పథకం ప్రకారం సాగడము లేదు. భారత దేశంపై చైనా దాడిని గురించి ప్రస్తావిస్తూ, యిటీవల కూర్చు పాకిస్తాను ప్రముఖ దిన పత్రిక "పాకిస్తాన్ అబ్జర్వర్" "ఇదిమనకు ప్రమాదమే" అని వ్రాసింది. పాకిస్తానులో ఉత్తరాది ప్రాంతాలపై చైనా కన్ను వేసిందని "కైబర్ మెయిల్" అనే మరో పత్రిక మనను విప్పి వ్రాసింది. భారత, పాకిస్తానుల మధ్య సుంకుల స్థాయిలో యిప్పుడు పంపాదనలు జరగడం పెకింగుకు మనసాప్పదము లేదు.

"ఎవరెస్టు ఎవరిది?"

చైనా - నేపాలుల మధ్య సంబంధాలు కూడా అంతంత మాత్రంగానే వున్నాయి. 1960 లో చైనా నేపాలు నేపాలు భూభాగంలోకి చొరబడి ఒక నేపాలీ ఆఫీసరును కాల్చి చంపాయి. కొంతమంది నేపాలీ పౌరులను పట్టుకున్నాయి. ఎవరెస్టు శిఖరమంతా తమదేనని చైనా ఒకప్పుడు ప్రకటించింది.

దలైలామాకూ, టిబెటన్ శాంతిశిబిరాలకూ రాజకీయ శరణ్య మిచ్చినందుకు చైనా భారతప్రధానమంత్రి శ్రీ నెహ్రూను దుయ్యబట్టింది.

అరబ్ దేశాలలో ఎమెన్, సంయుక్త అరబ్ రిపబ్లిక్, అల్జీరియాలపట్ల చైనా ప్రత్యేక శ్రద్ధ వహించింది. మైత్రిలాగే ముసుగుక్రింద చైనా పేపే ఎత్తులు సంయుక్త అరబ్ రిపబ్లిక్ లో పారలేదు. అందువల్ల, చైనా అప్పుడప్పుడు ఆ ముసుగును తొలగించవలసి వచ్చింది. భారత - చైనాసరిహద్దు సంఘర్షణను పరిష్కరించడానికి సంయుక్త అరబ్ రిపబ్లిక్ ప్రతిపాదించిన శాంతిప్రణాళిక పెకింగు త్రోసివేయడంతో "అల్ అహ్రాం" అనే ప్రముఖ ఈజిప్టు పత్రిక 1962 నవంబరు 29 వ తేదీన చైనా ధోరణిని గర్హిస్తూ "తప్పొప్పుల మధ్య తటస్థతకు తావు లేద"ని వ్రాసింది.

అప్పటినుంచీ చైనా సంయుక్త అరబ్ రిపబ్లిక్ పై దుష్ప్రచారం ప్రారంభించింది. యుగోస్లావియా, సంయుక్త అరబ్ రిపబ్లిక్ ల మధ్య "రహస్య సంబంధాలు"న్నాయనీ, యుగోస్లావియా విదేశాంగ మంత్రి శ్రీ పాపోవిక్ కైరోలో "గూఢమైన" దౌత్య కార్యకలాపాలను నిర్వహిస్తున్నారనీ చైనా ఆరోపించింది.

పెకింగు మాస్కు మైత్రీ, సౌహార్దాలను చవిచూసినవిఖండియా, టిబెట్ లే కాదు. చాలా దేశాలు పెకింగు తత్వాన్ని గ్రహించాయి. స్నేహ, మహాత్మ్యాలను మత్తు కలిగించి, వాయిదాల వారీగా దాడి జరపడమే యెర్రచైనా పెచ్చు.

— "వివేక్"

సీనీఉద్యోగుల సంఘం నమోదు

హైదరాబాదు, జనవరి 9

మచిలీపట్నము సినీ ఉద్యోగుల సంఘాన్ని 1923వ సంవత్సరము భారత కార్మిక సంఘాలచట్టం క్రింద నమోదు చేశారు. దీని అధ్యక్షుడు, కార్యదర్శులుగా శ్రీయుతులు జి. వి. వి. సుబ్బరాయ శాస్త్రి ఎస్. వి. వి, ప్రసాదరావుగారలు వ్యవహరిస్తున్నారు.

(మొదటిపేజీ తరువాయి)

విత్తనాల కార్పొరేషన్

రైతులు అధికోత్పత్తి సాధించడానికి అనువుగా మేలురకము విత్తనాలను అందజేసేందుకు దేశములోని వివిధ ప్రాంతాలలో శాఖల ఏర్పాటుతో ఒక విత్తనాల కార్పొరేషన్ను కేంద్రము స్థాపించదలచినట్లు కూడా శ్రీ రాంసుభాగ్ సింగ్ తెలియజేశారు.

సాంద్రీవ్యవసాయ పథకాల వల్ల ఆ పథకాల విస్తరణ కృషివల్ల మేలురకము విత్తనాలకయి రైతుల డిమాండు పెరగక తప్పదనీ దేశములోని 16జిల్లాలలో అమలులో ఉన్న సాంద్రీవ్యవసాయ పథకము మరో 140 జిల్లాలకు విస్తరింపబడుతుందనీ ఆయన చెప్పారు. 1963-64 ఆఖరుకు 40 వరి పంట జిల్లాలకు, 100 కాయధాన్యాలకు వెట్ల పంట జిల్లాలకు సాంద్రీవ్యవసాయ పథకము విస్తరింపబడుతుంది.

వివిధ రాష్ట్రాలలో ఏర్పాటయ్యే విత్తనాల క్షేత్రాల నిర్వహణకు కేంద్రము నుండి సాంకేతిక నిపుణుల సహాయము అందగలదనీ రాష్ట్ర ప్రభుత్వాలు వాటి నిర్వహణను సమర్థవంతముగా చూడాలనీ ఆయన అన్నారు.

వివిధ ప్రాంతాల రైతులకు అనువైన మేలురకము విత్తనాల సమర్థవంతపు సంపిణీకయి కేంద్రీయంత్రాంగము అవసరమనికూడా తానుభావిస్తున్నానని శ్రీ రాంసుభాగ్ సింగ్ అన్నారు.

విత్తనాల కార్పొరేషన్ ఏర్పాటుకు ప్లానింగు కమీషను ఆమోదించిందనీ బహుశా యీ యేడాది మే నెలలో స్థాపన జరుగవచ్చునని శ్రీ రాంసుభాగ్ సింగ్ అన్నారు. ఏటా దీనికయి 2 కోట్ల ఖర్చుతుండగలదట.

"మైనర్ ప్రాజెక్టు" నిర్వచనం

కేంద్రానికి ఆంధ్రప్రదేశ్ అభ్యర్థన

ప్రస్తుతమువలె 10 లక్షల వ్యయం ఉండే ప్రాజెక్టు కాకుండా 15 లక్షల వ్యయము ఉండగల వరకూ అన్ని ప్రాజెక్టులను మైనర్ ప్రాజెక్టులుగా నిర్వచించాలనీ రాష్ట్రప్రభుత్వం కేంద్రాన్ని కోరినట్లు విలేఖరులకు నేడు రాష్ట్రీయ వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. జలరామిరెడ్డి తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ నుండి దక్షిణాహార మండలం వెలువలి రాష్ట్రాలకు ఎగుమతి చేయడానికి 10 వేల టన్నులు కాక 15వేల టన్నుల వరకూ కేంద్రం యిప్పుడు ఆమోదించిందనీ మిల్లుల నుండి స్టేజీనువరకూ ధాన్యము చేర్చే ఖర్చును మిల్లర్లకు 17 నయాపైసల నుండి 27 నయాపైసలకు పెంచడానికి కూడా ఆమోదించిందనీ శ్రీ జలరామిరెడ్డి వెల్లడించారు.

బెల్లపు నీటిధర సమస్య

రాష్ట్రములోని వివిధ చక్కెర ఫ్యాక్టరీలనుండి లభించే బెల్లపు నీరు చాలా వరకూ కాపు సారాతయ్యాడికి వాడక పోతున్నర అలా అది బాక్ మార్కెట్ అమ్మకానికి పోకుండా దాని ధర లనీ రాష్ట్ర ప్రభుత్వము కోరినట్లయ[illegible] బెల్లపునీరు టన్ను [illegible] .0 న.పై.ల ధరకలిగి ఉ[illegible] టన్ను రు 60-రు. [illegible]0కి కూ[illegible] అమ్ముడు పోతున్నదట. ఈ బెల్లపు నీరు విదేశాలకు ఎగుమతి చేసే టన్నుకు 70 రూపాయల ఆదాయం ఉంటుంది కూడా. గత యేడాది 55 వేల టన్నుల బెల్లపు నీరుఉత్పత్తి అయితే 20వేల టన్నులు మాత్రమే ఎగుమతి చేయబడింది.

ఇలా బెల్లపు నీరు కాపు సారాకై దుర్వినియోగం కాకుండా ఉండాలంటే దాని ధర బాగా పెంచాలని కేంద్రానికి సూచించ బడింది.

కల్లులారీ బోల్తాపడి ఇదరిమృతి

మరో పదిమందికి గాయాలు

మహబూబ్ నగర్, జన 9

నవాపేటమండి మహబూబునగరం వస్తూఉన్న కల్లులారీ జనవరి 8వతేదీన కాకర్లపాడు అనే గ్రామము దగ్గర బోల్తాపడటంవల్ల వెంటనే యిద్దరు వ్యక్తులు మరణించారు, 10 మందికి తీవ్రమయిన గాయాలు తగిలినవి. గాయపడినవారిలో ఒక ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుడుకూడా ఉన్నారని తెలుస్తున్నది.

చక్కెర ఫ్యాక్టరీ ఉద్యోగి ఉదార విరాళం

నిజామాబాదు, జనవరి 9

చక్కెర ఫ్యాక్టరీ మజ్దూర్ సభ జనరల్ కాన్సిల్ సభ్యుడయిన మైకులాల్ యాదవ్ అను నాతడు కేంద్ర రక్షణసమితికి రు. 101 విరాళము పంపారు. ఆ కాంతర పరిస్థితి తొలిగేవరకూ రు. 10 రక్షణ నిధికి యిచ్చాలని ఆయన తలపెట్టారు.

శ్రీ యాదవ్ తన నెల వేతనం రు. 350లు ఒకరోజు వేతనం రు 14.50లు ఒకతులం బంగారము తువరకే రక్షణనిధికి యిచ్చారు.

శ్రీ లలితా ట్యుటోరియల్స్

1963 మార్చి నెలలో జరుగబోవు H. S. C. Matric and P. U. C పరీక్షలకు ప్రైవేటు కోచింగునూ దానితో పైపు పాస్టుహ్యాండు, క్లాసులనూ బాలవిద్యార్థులకు (K. G.) కిండరుగార్డను స్కూలునూ స్వల్పమును చవకయునగు ఖర్చు నిర్వహించబడును.

వివరములకు:

శిరోమణి నూ॥ సా॥ శాస్త్రి సీనియర్ తెలుగుపండితుడు

H. No. 2-2-1180/8/A నల్లకుంట హైదరాబాదు— 13.

(శంకరమఠమునకు ఎదుట నున్న సిమెంటురోడ్డునకు చివరగల మాతృనథవనము.)

పొంగల్‌కు కొత్త డిజైనులు వచ్చినవి

ఎమ్. ఆర్. సంఘి

క్లాత్ మర్చంట్

పత్తర్ గట్టి మసీదు వెనుక, హైదరాబాద్-ఆం.ప్ర.

ఫోన్ : 4947.

అందమైన దుస్తులకు ప్రఖ్యాత కేంద్రం

A. A.

11-1-63 శుక్రవారం (రేపే) విడుదల

సుబోధ్ ముఖర్జీస్ ప్రొడక్షన్:

"జింగ్లీ" (ఈస్టుమన్ కలర్)

తా॥ సమ్మిళకపూర్, పైరాజాను, లలితాపావర్.

నిర్మాత అండ్ దర్శకుడు: సుబోధ్ ముఖర్జీ — సంగీతం: శంకర్-జైకిషన్

నౌరంగ్- హైదరాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-15, 6-30, 9-30,

ప్రత్యేక ఏర్పాట్ల వల్ల, ఆటలందు వేళలలో మార్పులేదు.

అద్భుత ఆకర్షణ:- హైదరాబాద్ అండ్ సికింద్రాబాద్‌లలో "రజతోత్సవములు"రీళ్లు చూపబడును.

ప్రేక్షకుల కోర్కెపై

రేపు సా॥ 3-15 గం॥ గొప్ప విడుదల

జెమినీ వారి: **పైగామ్**

తా: దిలీప్‌కుమార్, వైజయంతిమాల, బి. సరోజాదేవి, వండరిబాయ్, జానీవాకర్.

అశోక్- హైదరాబాద్

రేపే ఉ॥ 10-30 ఆటతో

పారంభం

11 12 18 14 తేదీలలో ప్రతిరోజు 4 ఆటలు:

10-30, 2-30, 7-30, 10-30

సాగర్ (హైదరాబాదు) — **మనోహర్** (సికింద్రాబాదు)

అందరికి యత్తెక్కించుచున్న శృంగార వినోద చిత్రం!

కళాత్మపూర్ణ థియేటర్సువారి,

ఇరుగు పొరుగు

సంగీతం: మాస్టర్ వేణు

దర్శకత్వం: I.N.మూర్తి — ప్రొడ్యూసర్: విజయసారథి

తారాగణం: ఎస్. టి. రామారావు, కృష్ణకుమారి, జానకి, గుమ్మడి, రేలంగి, సంధ్య, సి. యస్. ఆర్, నిర్మల, బాలయ్య, గిరిజ, శోభన్ బాబు, బాలకృష్ణ, యల్. విజయలక్ష్మి, ఇ. వి. సరోజ, నాగయ్య, రాజకుమారి.

మరియు లక్ష్మి- తరంగల్ — ప్రభాత్- ఖమ్మంమెట్

(హైద్రాబాదు లయన్స్ క్లబ్ సహాయముతో)

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అధ్యక్షతన

హైదరాబాదు పిల్లల సహాయతా సంఘముచే తమ సేవా కార్యక్రమాల సహాయార్థం సమర్పించుచున్న ఉత్తమ కళాఖండములు:

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మద్రాసు కళాక్షేత్రముయొక్క రుక్మిణీదేవి అరుండాల్స్‌చే

ఉషాపరిణయం - పాదుకా పట్టాభిషేకం - గీతాగోవిందం

1963 ఫిబ్రవరి 1, 2, 3 తేదీలు

రవీంద్ర భారతి (నేషనల్ థియేటర్) హైదరాబాదు నందు ప్రదర్శించబడును.

కార్యక్రమం: 1-2-1963 శుక్రవారము రాత్రి 9-0 గం.

ఉషా పరిణయం: నృత్య నాటక చరిత్రలో సుప్రసిద్ధిగాంచిన కార్యక్రమమని ప్రొఫెసర్ సాంబమూర్తిచే పేర్కొనబడినట్టిది, భగవద్గీత మేలానుండి గైకొనబడిన తెలుగు నృత్య నాటకము:

2-2-1963 శనివారము రాత్రి 9-0 గం.

పాదుకా పట్టాభిషేకం: (రామాయణం)

సంగీత శాస్త్ర విశారద, సంగీత కళానిధి, పద్మభూషణ శ్రీ కె. వాసుదేవాచార్యచే సంగీతం కూర్చు చేయబడినది.

"మన దేశములో మరో "శ్రీరామ" ఆలయమును నిర్మించిన రుక్మిణీదేవి మరియు వాసుదేవాచార్య"ను మనము అభినందించవలసి యున్నది. ఈ నిర్మాణాత్మకమైన ఆలయమును మనం చిరస్థాయిగా చేసుకోవలెనని శ్రీ పి. రాజగోపాలాచారి తెలియజేసి యున్నారు.

2-2-1963 ఆదివారము రాత్రి 9-0 గం: గీతాగోవిందం.

ప్రతి హిందువు చేపాగడబడుతున్న

"భక్త జయదేవ, గీతాగోవిందమును బ్రహ్మర్షి పాపనాశం శివన్ సంగీతముతో తయారు చేయబడిన నృత్యనాటకం

ప్రవేశ రుసుము: రిజర్వేషన్‌తోగల సీజన్ టికెట్లు: రు. 100, 60, 40, మరియు 25.

ప్రతిరోజు రిజర్వేషన్‌తో రు. 50, 25, 15, 10 రిజర్వేషన్ లేకుండా రు. 5, 3.

టికెట్లు లభించు ప్రదేశములు: హైదరాబాదు: (1) ప్రభాత్ టాకీస్, కాచిగూడ, (2) జాన్ అండ్ కంపెని, అబిడ్ రోడ్, (3) క్వాలిటి ఎస్‌ప్రెసో, అబిడ్ రోడ్, (4) ముకుంద్ ఎలక్ట్రికల్స్, సుల్తాన్ బజార్, (5) న్యూ గ్రోట్ ఇన్స్యూరెన్స్ కంపెని లిమిటెడ్, బ్యాంక్ వీధి, (6) తాజ్‌మహాల్ హోటల్, అబిడ్ రోడ్ అండ్ సుల్తాన్ బజార్.

సికింద్రాబాద్: (1) దక్కన్ క్రానికల్, సరోజినీదేవి రోడ్, (2) కెనరా బ్యాంక్ లిమిటెడ్ రాష్ట్రపతి రోడ్, (3) క్వాలిటి పాడ్యులేస్, (4) తాజ్‌మహాల్ హోటల్.

(BAHAR)

రేపు ఉ॥ 11-30 కు గొప్ప విడుదల

మహత్తర పన్నిదేశములతో నిండిన అపరాధ పరిశోధక కథావస్తువు.

వర్మా ప్రొడక్షన్స్:

ఆంఖ్ మిచోలి

తా॥ మాలాసిన్హా, శేఖర్, అనూప్‌కుమార్, నజీర్.

దర్శకత్వం: రవీంద్రదేవ్ — సంగీతం: చిత్రగుప్త.

లిబర్టీ- బషీర్‌బాగ్, హైదరాబాద్ — **ప్రకాశ్**- మంగళ్ హాట్, హైదరాబాద్

రెండు థియేటర్ లో 4 ఆటలు: ఉ॥ 11-30, 2-30, 7-30, 10-30

మినర్వా- సికింద్రాబాద్

శుక్ర, శని, ఆది 3 ఆటలు: 2-30, 7-30, 10-30

—శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

Edited printed and pblished by N. NrothmReddy M A
for the Golkonda Publication Ltd at Golkonda
Pintinrg Press Hyderabad (A. P.)